UNIVERSAL
LIBRARY
OU_204078
UNIVERSAL
LIBRARY

వేములవాడభీమకవి చరిత్ర.

గ్రంథకర్త:

జొన్నలగడ్డ వేంకట రాధాకృష్ణయ్య.

రెండవ కూర్పు 1250 ప్రతులు.

ప్రకాశకుడు:

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో.,

రాజమండ్రి.

శ్రీ చింతామణి ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

రాజమండ్రి.

1938.

కాపీ రైటు రిజిష్టరు.]

[వెల రు. 0—12—0.

విషయసూచిక

	పుట
1. జన్మవృత్తాంతము	1
2. సంతర్పణ	3
3. సాగి పోతరాజు	5
4. కోమట్లు	7
5. జన్నమాంబ	9
6. రాజ కళింగగంగు	10
7. చొక్కభూపతి	15
8. మాచనమంత్రి	17
9. రణతిక్కన	21
10. ఒకచాటువు	25
11. భీమకవి కాలము	26
12. సప్తసప్తాహము	36
13. గోపరాజు రామమంత్రి	37
14. మైలమ భీమన	40
15. బసవపురాణము	41
16. రాఘవపాండవీయము	42
17. పింగళిసూరన్న	44
18. కవిజనాశ్రయము	45
19. నెల్లూరువర్ణనము	47
20. నన్నెచోళదేవుఁడు	49
21. చోడగంగు	51
22. భూతవైద్యుఁడు	52

23.	నల్లసిద్ధిమహీపాలుఁడు	54
24.	నారాయణభట్టు	55
25.	పావులూరి మల్లన	56
26.	రాయన భాస్కరమంత్రి	58
27.	బీదమార్యుఁడు	60
28.	నృసింహపురాణము	62
29.	కులోత్తుంగ చోడదేవుఁడు	65
30.	గొల్లభామ	66
31.	భీమకవి చాటువద్యములు	68
32.	మహిమ	70
33.	కళింగాధిపతి	71
34.	ఇతరపద్యములు	72

ఓం

శ్రీ రా మా య న మః

అ వి ఘ్న మ స్తు

వే ము ల వా డ భీ మ క వి.

1 జన్మవృత్తాంతము

వేములవాడ భీమకవి క్రీ. శ. ౧౦౬౮ సం॥రమున గోదావరీ మండలములోని ద్రాక్షారామ మనుపుణ్యక్షేత్రమునకు నాలుగైదు క్రోశముల దూరములోనున్న వేములవాడ యనుగ్రామమున జన్మించెను. ఈతనితండ్రి సోమనాథామాత్యుఁడను నియోగిబ్రాహ్మణుఁడు. పాప మాతఁడు సంతానలబ్ధికై పెక్కుదానధర్మము లొనర్చినను ప్రయోజనము లేకపోయెను. సంతానాపేక్షతో నతఁ డైదుగురు భార్యలతోఁ గాపురముచేసి తుదకు పరమపదము నొందెను.

ఇట్లుండగా నాసోమనాథుని భార్యలందరును క్షయ సం॥ రం మాఘశుద్ధ పౌర్ణమీ శుక్రవారమునాఁడు ద్రాక్షారామ భీమేశ్వరుని సేవింపనేగిరి. ఆనాఁడు దేవాలయము తీర్థయాత్రికులతోఁ గ్రిక్కిరిసి యుండెను. సోమనాథునిభార్యలు సప్తగోదావరీ స్నానమాచరించి భీమేశ్వరుని దివ్యమూర్తిని దర్శించి, తమకేజన్మమునను వైధవ్య దుఃఖము గలుగకుండునట్లు వరము ప్రసాదింపుమని కోరుకొనిరి. అందఱిలోను దుదిభార్యయగు మాచమ్మ తనసవతులతోఁ గలిసిపోక, సువాసినులందఱు నున్నయెడకరిగి, అమాయికు లగుటచే వారందఱి

వలెనే తనకు సంతానముఁ బ్రసాదింపుమని మ్రొక్కుకొనియెను. ఆమె ప్రక్కనున్న సువాసినులామె మాటల నాలకించి పక్కున నవ్విరి.

భీమేశ్వరుని కరుణాకటాక్షమున మాచమ్మ గర్భవతియై శాలివాహన శకము ౧౦౬౯ సం॥రమునకు సరియైన ప్రభవ సం॥ర శ్రావణ శు ౮ శుక్రవారమునాడు భీమకవిని గనెను. మాచమ్మ వితంతువై పుత్రుని గాంచుటచే, దక్కినసవతులును, ఊరిలోనివారును పలువిధముల నిందింపసాగిరి. ఆమెను వెలివేసిరి. వ్యభిచారిణి యని గేలిచేసిరి. మాచమ్మ ఆనిందలను లెక్కసేయలేదు. కుమారుని పెంచి పెద్దవానినిచేసెను. తన కుమారున కుపనయనముఁ జేయవలయునని యామె విశ్వప్రయత్నము చేసెను గాని ఎవ్వరును పూనుకొనరైరి. భీమన్న పదునాలుగువర్షముల ప్రాయముఁగలవాఁడై, తనతోడి బాలురందఱిలో నన్నివిషయము లందును మిన్నయని పేరొందెను. ఆబాలురు భీమన్నయెడ మత్సరగ్రస్తులై, మహాబలాఢ్యుఁడగు నాతని నేమియుఁ జేయఁజాలక, రంఢాపుత్రుఁడని దూషింపసాగిరి. ప్రపంచజ్ఞానము తెలిసికొన్న భీమన్న తన్నెవరును భోజనమునకుఁ బిలువకుండుటయుఁ, దనమిత్రులు వ్యభిచారిణీ కుమారుఁడని యుపహాస్యముచేయుటయుఁ జూచి, కుపితుఁడై యొకనాడు తల్లిని సమీపించి 'అమ్మా! నన్నెవరును భోజనమునకుఁ బిలుచుటలేదు. పైగా స్నేహితులు రంఢాపుత్రుడని పరిహాసించుచున్నారు. కారణమేమో జెప్పెదవా లేదా' యని గద్దించి యడిగెను.

మాచమ్మ 'నాయనా! నన్ను నిర్బంధించి ప్రశ్నించిన నేనేమని చెప్పఁగలను? తిన్నగా ద్రాక్షారామమున కరిగి, భీమేశ్వరుని దర్శన మొనరించి, యాస్వామినే నీజననరహస్యమును దెలుపుమని యడుగు' మనెను. భీమన్న తిన్నగా ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధికిఁ జని, 'దేవా! నేను రంఢాపుత్రుఁడనని యెల్లరు నపహాసించుచున్నారు.

నా కేమియు బోధపడకున్నది. ఇందులకుఁ దగినసమాధానమిచ్చి నామన స్సంతాపముఁ బాపెదవా లేదా ?' యని ప్రశ్నించెను. ద్రాక్షారామ భీమేశ్వరుఁడు భీమన్నకు సాక్షాత్కరించి 'వత్సా ! నీపైఁ బ్రజలు మోపునపవాదము నిరాధారమైనది. నాయనుగ్రహమున జన్మించిన వాఁడవు సకలశాస్త్రసారంగతుఁడవై కవిత్వముఁజెప్పి, జగదేకవిఖ్యాతిఁ గాంతువు. నీవేమన్న నదిచెల్లును. రాజసన్మానము పొందుదువు. ప్రజలు నిశ్శంక నేమియుననరు.' అని చెప్పెను.

ఇవ్విధమున నాశీస్సులఁబొంది, భీమన్న యింటికివెళ్ళెను. అతని బంధువుఁడగు వేములవాడ యనుగ్రామాధ్యక్షుఁ డుపనయనముఁ జేసెను. భీమన్న నాఁటగోలె శాస్త్రములఁ జదివి, కవిత్వము నలవఱచుకొనెను.

---

2. సంతర్పణ

ఒకనాఁడు వేములవాడలో నొకవిప్రుఁడు బ్రాహ్మణులకు సంతర్పణనుచేసెను. ఊరిలోని బ్రాహ్మణులందఱును ఆహ్వానింపఁబడిరి. పాప మొక్క-భీమకవిని మాత్రి సమారాధనమొనరించు బ్రాహ్మణుఁడు భోజనమునకుఁ బిలువలేదు. భీమకవికిఁ బాలకష్టముగ నుండెను. 'సంతర్పణ కూరిలోనివా రెల్లరువెళ్ళగా నేనెందులకు వెళ్ళగూడదు ?' అని తలంచి, భీమకవి యెవరును బిలువకుండగనే వెడలెను. అచ్చట నున్నబ్రాహ్మణులు భోజనములకై కూర్చుండి యుండిరి. భీమకవిని జూచి వారు 'ఓయీ ! నీకిచ్చట చోటులేదు. వెలివేయఁబడిన నిన్నె వరు పిలిచిరి ? పొమ్ము.' అని కసరికొట్టిరి. సమారాధనమొనరించు బ్రాహ్మణుఁడుకూడ తిరస్కరించెను. భీమకవి క్రోధోన్మత్తుఁడై పందిరినుండి యీవలికివచ్చి

ఉ. గొప్పలుసెప్పుకొంచు ననుఁగూటికిఁ బాత్రికి రాకుమంచునీ
త్రిప్పుడు బాపలందఱును దిట్టిరిగావున నొక్కమాఱిమీ
యప్పములన్ని కప్పలయి యన్నమునున్నముగాఁగ మాఱుచున్
బప్పునుశాకముల్ పులుసుఁ బచ్చడులున్ జెఱురాలుగావుతన్.

అని చదివెను. భీమకవి యట్లు చదివినంతనే ఆ యన్నమంతయు సున్నమైపోవుటయు, అప్పములు కప్పలై బెకబెకలాడుచు గంతులువేయుటయు జరిగెను. బ్రాహ్మణులందఱును మహాశోకలవరము నొందిరి. భీమకవి శాపపుఁబద్యమును విన్నయొక బ్రాహ్మణుఁడు "మిత్రులారా! భీమకవియే యిందులకుఁ గారకుఁడు. అతనిని ప్రార్థించుట కర్తవ్య" మనెను అందఱును వెళ్ళి భీమకవి పాదములపైఁబడి తమ తప్పిదము క్షమించి భోజనమునకు రమ్మని బ్రతిమాలిరి.

ఆ పాఱులయెడ జాలివహించినవాఁడై భీమకవి,

"మ. ఘనుఁడా వేములవాఁడ వంశజుఁడు ద్రాక్షారామభీమేశనం
దనుఁ డీభీమనయంచు కుత్తిఁకగి, నిందల్ మానినన్ గౌరవం
బునఁనీ విప్రులుచూచి రందువలనన్ బూర్వస్థితిన్ జెంది భో
జనవస్తుప్రకరంబులన్నియు యథాస్వస్థంబు కాఁగావుతన్."

అని చదివెను; సున్నముగా మాఱిన యన్నము స్వస్వరూపముఁ జెందెను. కప్పలై గంతులిడుచున్న యప్పములును దమతొల్లిటి రూపముఁ జెందెను. బ్రాహ్మణులెల్లరును భీమకవియెడ భయభక్తులు కలిగి మెలఁగసాగిరి. సమారాధన మొనరించిన ద్విజన్ముఁడు తన్నెతఁ డేమని శపించునో యనిగజగజ లాడిపోవుచుండెను. అది గ్రహించి భీమకవి యాభూసురుని మన్నించి, యీపద్యము జదివెను—

సీ. గడియలోపలఁ దాడిఁగడఁగి ముత్తునియగా,
దిట్టినమేధావి భట్టుకంటె

ఉ. గొప్పలు సెప్పుకొందు నను గూటికిఁ బంక్తికి రాకుమంచునీ
త్రిప్పుడు బాపలందఱును దిట్టిరిగావున నొక్కమాఱ యీ
యప్పములన్ని కప్పలయి యన్నము సున్నముగాఁగ మాఱుచున్
బప్పును శాకముల్ పులుసుఁ బచ్చడులున్ జిఱురాలుగావుతన్.

అని చదివెను. భీమకవి యట్లు చదివినంతనే ఆ యన్నమంతయు సున్నమైపోవుటయు, అప్పములు కప్పలై బెకబెకలాడుచు గంతులువేయుటయు జరిగెను. బ్రాహ్మణులందఱును మహాకలవరము నొందిరి. భీమకవి శాపపుఁ బద్యమును విన్నయొక బ్రాహ్మణుఁడు "మిత్రులారా! భీమకవియే యిందులకుఁ గారకుఁడు. అతనిని ప్రార్థించుట కర్తవ్య" మనెను. అందఱును వెళ్ళి భీమకవి పాదములపైఁబడి తమ తప్పిదము క్షమించి భోజనమునకు రమ్మని బ్రతిమాలిరి.

ఆ పాఱులయెడ జాలివహించినవాఁడై భీమకవి,

"మ. ఘనుఁడా వేములవాఁడ వంశజుఁడు ద్రాక్షారామభీమేశనం
దనుఁ డీభీమనయంచు గుర్తెఱిఁగి, నిందల్ మానినన్ గౌరవం
బుననీ విప్రులుచూచి రందువలనన్ బూర్వస్థితిన్ జెంది భో
జనవస్తుప్రకరంబులన్నియు యథాస్వస్థంబు కాగావుతన్."

అని చదివెను; సున్నముగా మాఱిన యన్నము స్వస్వరూపముఁ జెందెను. కప్పలై గంతులిడుచున్న యప్పములును దమతొల్లిటి రూపముఁ జెందెను. బ్రాహ్మణు లెల్లరును భీమకవియెడ భయభక్తులు కలిగి మెలఁగసాగిరి. సమారాధన మొనరించిన ద్విజన్ముఁడు తన్నాతఁ డేమని శపించునో యనిగజగజ లాడిపోవుచుండెను. అది గ్రహించి భీమకవి యాభూసురుని మన్నించి, యీపద్యము జదివెను—

సీ. గడియలోపలఁ దాడిఁగడఁగి ముత్తునియగా,
దిట్టినమేధావి భట్టుకంటె

రెండుగడెలబ్రహ్మ దండిముండన్నియు
డుల్లఁదిట్టిన కవిమల్లుకంటె
మూఁడు గడియలకు మొనసియత్తినగండి
పగులఁదిట్టిన కవిభానుకంటె
నఱజాములోపలఁ జెఱువు నీళ్లింకఁగఁ
దిట్టిన బడబాగ్ని భట్టుకంటె
గీ. నుగ్రకోపినేను నోపుదు శపియింప
గ్రమ్మఱింప శక్తి గలదునాకు
వట్టిమ్రానఁ జిగురు పుట్టింపగిట్టింప
బారు వేములవాడ భీమకవిని.

నాఁటినుండి భీమకవియశస్సు నలుగడలవ్యాపింపసాగెను శాపమొసంగుటకు నుపసంహరించుకొనుటకుఁ గూడ శక్తిగల భీమకవి కవిత్వము కూడ మిక్కిలి పటిమకలిగి యుండుటచే రాజులుకూడ నీతని నాహ్వానింపసాగిరి. ఈతఁడు తనకుఁ బదునెన్మిది సంవత్సరములవయస్సు వచ్చు పర్యంతము నెచ్చటికినిఁ బోలేదు. రాజుల సందర్శించు కుతూహలము భీమకవికిఁ గూడ జనింప, నాతఁడు మొదట సాగి పోతరాజును దర్శింపఁ బోయెను.

---

3 సాగి పోతరాజు

వేములవాఁడ భీమకవి హూణశకము ౧౦౩౮ సం॥రమున సుప్రసిద్ధమైన పెద్దాపురము వత్సవాయవారి కుటుంబపు మూలపురుషుఁడై నసాగి యెఱపోతరాజును కుమారుఁడగు తెలుగురాయని దర్శింప, కృష్ణామండలస్థమైన గుడిమెట్టకుఁ బోయెను. ఈగుడిమెట్ట నందిగామ

కవలిదూరమున నున్నది. సాగి యెఱపోతరాజునకుఁ దెలుంగురాయఁ డను కుమారుఁడు కలడు. ఆ కాలమునఁ బ్రయాణసౌకర్యము లెవ్వియు నంతగా లేనందున భీమకవి యొక్క యశ్వముపైఁ బయనము సలిపెను. ఆహయము ప్రథమమున నెఱపోతరాజుచే సింధురాష్ట్రము నుండి తెప్పింపఁబడి, మార్గముతప్పిపోయి యెట్లో యొకశూద్రునకుఁ జిక్కి, ఆశూద్రునిచే ద్రాక్షారామ భీమేశ్వరునకు సమర్పింపఁబడెను. భీమకవి యాఘోటకము నెక్కి, గుడిమెట్టకుఁ జనెను.

భీమకవి భోజనార్థమరిగి యున్నసమయమునఁ బోతరాజు ఆగుఱ్ఱమును గుర్తించి తనయశ్వశాలకుఁ దోలుకొనిపోయెను. భోజనానంతరము భీమకవి వచ్చిచూడఁగా హయము లేకుండెను. రాహుతి కూరుఁడను నొకటరి “అయ్యా! మీ యశ్వమును తెలుంగు రాయఁడు తోలుకొనిపోయెను.” అని చెప్పెను పోతరాజు పినతండ్రి కుమారుఁడు లక్ష్మీపతిరాజును గలిసికొని, తనయశ్వము నిప్పింపుమని కోరెను లక్ష్మీపతిరాజును భయకంపితుఁడై, పోతరాజుకడకేగి “అన్నా! భీమకవి కోపి. అతని గుఱ్ఱమునిచ్చివేయుము. లేకున్న నీవంగడము నాశమైపోవునట్లు శపియించును జుమా” అనిచెప్పెను.

పోతరాజు వినలేదు. “నాయశ్వమది. భీమకవిది కాదు. ఏమైనను సరే నేనీయ” నని ఖండితముగాఁ జెప్పెను. భీమకవి యాలోచించి, పదిసార్లు కబురంపినను, పోతరా జీయకొననందునఁ గుపితుఁడై యీపద్యముఁ జదివెను—

చ. హయమది సీత ; పోతవసుధాధిపుఁ డారయరావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ; సహ్యజవారధి; మారుఁడంజనీ
ప్రియతనయుండు, లచ్చన విభీషణుఁ డీగుడిమెట్ట లంక; నా
జయమును బోతరక్కసుని చావును నేఁడవనాఁడు చూడుఁడీ.

భీమకవి మాట యూరకపోలేదు. ఏఁడవనాఁడు పోతరాజు మృతినొం

దెను. పోతరాజు మరణానంతర మాతనిపుత్త్రులును, లక్ష్మీపతిరాజును రాజ్యపదవికొఱకుఁ గలహింపఁ నారంభించిరి. కుడిమెట్ట లక్ష్మీపతిరాజు వశమాయెను. తెలుఁగురాయఁడు పెద్దాపురమునకువచ్చి, యచ్చట రాజ్యసంస్థాపన మొనరించెను భీమకవి పెద్దాపురమునకరిగెను. తెలుఁగు రాయఁడు భీమకవి రాకనెఱింగి, గౌరవపురస్సరముగా నాకవి నాహ్వా నించెను. భీమకవి తెలుంగురాయని కొలువుకూటమున కరిగి, యిట్లు చదివెను

మ. ఘనుఁడన్ వేములవాడవంశజుఁడ దాక్షారామ భీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృత ప్రకట నానాకావ్యధుర్యుండ, భీ
మన నా నామము మెఱుఁగఁబల్కితిఁ దెలుంగాధీశ! కస్తూరికాఘన
సారాది సుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా.

ఇట్లనుటతోడనే తెలుంగురాయఁడు వానినన్నింటిని దెప్పించి, పూజించి చాలధనమిచ్చి బహూకరించెను. తానెంత ద్రవ్యము సేకరించినను భీమకవి యజ్ఞములకే వినియోగించుచుండెను. అందులకే ఆతని సమకాలికులగు కవులు 'కవిరాక్షసునియింట ఘనమైన యజ్ఞంబు జరుగు పోదమురందు జాగదేల?' అని వ్రాసిరి.

4. కోమట్లు

వేములవాడ భీమకవి యొకనాఁడు రాజమహేంద్రవరమునకేగెను. రాజరాజనరేంద్రునికడనున్న నన్నయభట్టారకునకు నీతనికి శత్రుభావముండుటచే భీమకవి రాజనరేంద్రుని సందర్శింపఁ దలంపక వెడలిపోఁదలచెను. ఆ రోజున నీకవి నెవ్వరును భోజనమునకైనఁ బిలువక పోవుటచేఁ గోమటియింట వెచ్చములన్నియుఁ గొని, తానే వంటచేసి కొనవలసివచ్చెను.

వెచ్చములకొఱకై భీమకవి కోమటిని దుకాణముకడ కరిగి బియ్యము పప్పు మున్నగునవి యిమ్మనఁగా నాతఁడందఱికి విక్రయించు ధరలకంటె రెండురెట్లెక్కువ వెలలఁ జెప్పసాగెను. 'ఇదియేమి యన్యాయ మయ్యా' యని గురునాథుఁడు ప్రశ్నింప నాకోమటి 'నాకిష్టమైనట్లు నేనమ్ముకొందును. నీకిష్టమున్నఁ గొనుము. లేనిచో మాను' మని గర్జించెను. భీమకవి యాగ్రహావేశ వివశుఁడై యీక్రింది పద్యములఁ జదివెను.

మ. గొనకొనిమర్త్యలోకమునఁ గోమటిపుట్టఁగఁ దోడఁబుట్టె బొం
కును గపటంబులాలనయుఁ గుత్సితబుద్ధియు రిక్తభక్తియుఀ
జనిమిరిమాటలున్ పరధనంబును గ్రక్కుననొక్కఁ జూచుటల్
కొనుటయు నమ్ముటల్ మిగులఁ గొంటుతనంబును మూర్ఖవాదముల్.

ఉ. కోమటి కొక్కటిచ్చి పదిఁగొన్నను దోషములేదయింటికిఀ
సేమమెఱింగి చిచ్చిడినఁ జెందదుపాపము వానినెప్పుడే
నేమరుపాటునన్ మఱియు నేమి యొనర్చిన లేదుదోసమూ
భీముని లింగమాన, కవిభీమునిపల్కులునమ్మియుండుఁడీ.

ఉ. రాము నమోఘబాణమును రాజశిఖామణి కంటిమంటయున్
భీము గదావిజృంభణ ముపేంద్రుని వజ్రము చక్రిచక్రమున్
దామరచూలి వ్రాయుత యుదారకవిద్విషు ఘోరశక్తియున్
వేములవాడ భీమకవివీరుని తిట్టును రిత్తవోవునే.

కోమటి యీ పద్యముల నాకర్ణించి, భీతచిత్తుఁడై భీమకవికి వలయుఁ బదార్థములను వెలఁగొనకయే యిచ్చి తనయవజ్ఞత సైరింపుమని వేఁడుకొనియెను.

5. జన్నమాంబ.

వేములవాడ భీమకవి యొకప్పు డొకకుగ్రామమునకుఁ బోయి, యాపూట భోజనము నెచ్చటచేయుటకును దోఁపక యిట్టటుతిరిగి యొక యింటిగుమ్మములో నిలిచియున్న జన్నమాంబ యను వితంతువును జూచి "అమ్మా! భోజనముఁజేసిపెట్టెదవా?" యనియడిగెను. ఆవితంతువు "నాయనా! నాకంఠముపై వ్రణమై మిక్కిలిబాధ పెట్టుచున్నది. నాకోపికలేదు." అనెను. భీమకవి మఱల నామె నుద్దేశించి "అమ్మా! ఆవ్రణమును నేనుఁబోఁగొట్టెదను వండిపెట్టెదవా?" యని మఱల ప్రశ్నించెను.

"వ్రణముఁ బోఁగొట్టిన వండిపెట్టకేమి నాయనా? ఇంతే భోజనముపెట్టినఁ బాపమువచ్చునా?" యని యావితంతువు బదులు పలికెను. భీమకవి వెంటనే—

క. ఘనరోగంబుల బలమా
కనుఁగొనగా జన్నమాంబ కర్మవుఫలమా!
నినుఁ బ్రార్థించెద వినుమీ
మునుకొని యోగండమాల మునఁగకుఁజనుమా.

అని పద్యము చదువుసరికా విధవకంఠముమీఁది వ్రణము సమీపమున నున్న మునఁగచెట్టున కంటుకొనెను. బాధానివృత్తినొందిన జన్నమాంబ మహదానంద భరితాత్మయై భీమకవికి వంటఁజేసిపెట్టెను.

భీమకవి కొన్నాళ్ళయినపిదప మఱల నా కుగ్రామమున కరిగి జన్నమాంబ యింటికేవెళ్లి భోజనముపెట్టుమనియెను. ఆమె "నాకిదేపనియా నాయనా! నావల్లకాదు" అని నిర్భాగ్యయోటమూగాఁ జెప్పెను. భీమకవి కోపోద్రిక్తుడై

గీ. మున్ను జన్నమాంబ మునుకొనియుంటివి
యేను బొమ్మటన్న యీవుజన్న
ముండ యేరుగడచి ముదిపెండ్లికతసేసె
మునగగండమాల ముండఁబట్టు.

ఆ. ఏనభీమకవిని యిదె నిన్నుప్రార్థింతు
మునువు నీవువచ్చి ముండఁబట్టి
మునగకొండయయ్యె మునుపటిరీతిని
మునగ గండమాల ముండఁబట్టు.

అని చదువగా నా వితంతువు కంఠమెప్పటివలె వ్రణము కలదయ్యెను.

---

6. రాజకళింగగంగు.

కళింగదేశాధిపతి యగు గంగరాజునకు రాజ కళింగగంగు అను నామాంతరము కూడకలదు. ఈతని వంశమునకు మూలపురుషుఁడు దానార్ణవుఁడు. ఈత కింగామార్ణవుఁడను తనయుఁడును యీకామార్ణవునకు రణార్ణవుఁడను తనూజుఁ డుదయించెను. కామార్ణవుని యనంతరము కుణార్ణవుఁడు రాజ్యపరిపాలనము చేయసాగెను. కుణార్ణవుని కుమారుఁడు వజ్రహస్తుఁడు. వజ్రహస్తుని కుమారుఁడు కామార్ణవుఁడు. ఈతని కుదయించిన రాజరాజు కులోత్తుంగ చోడదేవుని కొమరితను పెండ్లియాడెను. ఈ యిరువురికి నుద్భవించిన గంగరాజే రాజ కళింగగఁగు.

ఈ రాజేంద్రుఁడు దానకర్ణుఁడని వాసిఁగాంచెను. వేములవాడ భీమకవి యొకప్పుడీ రాజకళింగగఁగును సందర్శింప పెజ్జనగరమునకుఁ బోయెను. కవిరాక్షసుం డరుదెంచెనని తెలిసియు రాజకళింగగంగు అహ్వానింపఁడాయెను. మఱునాఁడు భీమకవి రాజసన్నిధానమునకుఁ

బోయెను. రాజు భీమకవిని గౌరవించి యుచితాసనమునఁ గూర్చుండఁ జేసి, రాచకీయవ్యవహారములఁ జూచుకొనుచుండెను. ఆరాజవతంసునిపైఁ బద్యముచదివి బహుమానమునొంది పోవుదమని వేచియుండెను. ఎంతసేపు నిరీక్షించియున్నను రాజకళింగగం గవకాశము నొసంగఁ డయ్యెను. భీమకవికి విసుగుజనింప, నిట్లుచదివెను—

ఉ. వేములవాడయందు ఘనవిశ్రుతకీర్తిఁ జెలంగనందఱున్
భీమకవీంద్రుఁడంచు నను బెద్దగనన్నుతిఁ జేయసజ్జన
స్తోమములెల్ల నంతసిల దుర్జనులెల్లను భీతినొందఁగాఁ
బ్రేమను దక్షవాటిపుర భీమకృపాపరిలబ్ధతేజుఁడన్

ఉ. చెప్పెదనింపుగాఁ గవితశ్రేష్ఠవచఃపరిగమ్య మానమై
యొప్పఁగ మంచిచెడ్డగను నోగునుబాగగునట్లుగా మఱిన్
గొప్పను గొద్దిగాఁదగిలి కొద్దిపదార్థము గొప్పసేయునా
కెప్పుడు శక్తిగల్గు జగదీశ్వర నానుతులాలకింపుమా.

రాజకళింగగంగు భయపడి 'ఆర్యోత్తమా! రాజ్యాంగ వ్యవహారనిమగ్నుఁడనై యున్నాను. నాకుఁ దీఱికలేదు నందడితీఱిన పిదప నెప్పుడైనరమ్ము. అప్పుడు నిన్ను సత్కరింతు' ననెను. ఈమాటలు భీమకవికి మఱింతకోపకారణము లయ్యెను. 'నాపద్యమొకటి వినుటయే నీకుఁ గష్టమైనదా? ఈమాత్రమునకే నందడితీఱిన వెనుక రావలయునా? ఇదిగో విను' మని భీమకవి యీపద్యముఁ జదివెను—

ఉ. వేములవాడ భీమకవివేగమెచూచి కళింగగంగు తా
సామముమాని కోపమున నందడితీరినరమ్ము పొమ్మనెన్
మోమును జూడఁగూడదిక ముప్పదిరెండు దినంబులావలన్
జామునకర్థమందతనిసంపద శత్రులపాలు గావుతన్.

రాజ కళింగగంగు హృదయము భయకంపితమయ్యెను. వంగ దేశాధినాథుఁడు విక్రమదేవుఁడు ప్రచండసైన్యసమేతుఁడై సెజ్జ నగరమును ముట్టడించెను. రాజ కళింగగంగు ధైర్యసాహసములతోఁ బోరియు నోడిపోయెను విక్రమదేవుని ప్రధానుఁడగు సిరియాళుఁడు రాజ్యపరిపాలనాధికారము వహించి, కడుఁగొన్న రాజ కళింగగంగును బంధవిముక్తుఁ గావించి 'నీ వెచ్చటికైనఁబోయి బ్రతుకుము. మఱల నీదేశములోనికిఁ దిరిగి రాకుము. జాగ్రత్త' అని చెప్పెను. రాజ కళింగగంగు దేశమును విడిచి, తిండికిఁగూడ నిబ్బందిపడుచు దూరదేశమునకుఁ బోయెను. అతని భార్యలకుఁ గుటుంబపోషణమునకగువ్యయము సిరియాళుఁ డొసఁగుచుండెను.

ఊరూరఁ దిరుగుచుఁ గళింగగంగు పెద్దాపురముఁజేరి రాత్రులందు మాధుకరమెత్తుకొని జీవించుచుండెను. వత్సవాయి తెలుంగు రాయుని సందర్శింపఁ దలంచి, వేములవాడ భీమకవి యొకనాఁడు పెద్దాపురమున కరిగి, బంధుగుల యింటికివెళ్ళి భోజనమొనరించి, చేయికడుగు కొనుట కీవలకు వచ్చునరికి రాజ కళింగగంగా మార్గముననే వచ్చుచు చీఁకటిచే మార్గము కానరాక గోతిలోఁబడెను 'అయ్యో! దివ్విటి యైనలేదే' అని కళింగ గంగనుకొనుటవిని భీమకవి 'బిచ్చగానికి దివిటీ యెట్లువచ్చును? ఎవరు నీవు?' అని ప్రశ్నించెను.

'వేములవాడ భీమకవిచేసిన బికారి' నని రాజ కళింగగంగు సమాధాన మొసంగెను. భీమకవి విస్మయపరీతచేతస్కుఁడై యాతని గుర్తించి 'అయ్యో! కళింగరాజ్యాధిపుఁడు నాశాపము నొంది యెంతదుర్గతికి లోనైనాఁడు? ఈతనికి రాజ్యపదవి ప్రాప్తించునట్లు చేసెద' నని తలంచి, 'ఓయీ! ఇటురమ్ము.' అని భోజనము పెట్టించి యాతఁడు స్వస్థుఁడైన పిదప నీపద్యముఁజదివెను—

ఉ. వేయి గజంబులుండఁ బదివేలతురంగములుండ నాజిలో
రాయలగెల్చి సజ్జనగరంబునఁ బట్టముగట్టుకోవడిన్
రాయకళింగగంగ! కవిరాజభయంకరమూర్తిఁ జూడఁగా
బోయిన మాసమూనమునఁ బున్నమపోయిన పంచనాఁటికిన్.

రాజ కళింగగంగు చకితుఁడై "మహాత్మా! అపరాధిని క్షమింపుఁడు." అని చాలసేపు మాట్లాడి యాకవిచెప్పిన చొప్పున సజ్జనగరమునకుఁ బోయెను ఆతని శిరోజములు, గడ్డము బాగుగా పెరిగియున్నందున నెవరును ఆనవాలు పట్టజాలకుండిరి. పాప మాతఁడు దుఃఖభరమున కుగ్గిపోయెను. కష్టపరంపరాఘాతమున నాతని మేను కృశీభూతమైపోయెను.

కళింగదేశము మంత్రియై రాజ్యభారము వహించియున్న సిరియాళుఁడు మంత్రిత్వముచాలక కాననభూములఁ జరింపఁబోయెను. తన జ్యేష్ఠతనూభవుని రాజ్యమును బాలింప నియమించి, వంగరాష్ట్రాధిపతి విక్రమదేవుఁడు సజ్జనగరమున కేతెంచి, కళింగరాజ్యపరిపాలన మొనరింపసాగెను. ఆతనికిఁ బగటివేషములన్నను, నాటకము లన్నను బ్రీతిమెండు. ఒకనాఁడు రాజేంద్రుని వినోదింపఁ జేయుటకై యాపగటి వేషగాండ్రరుదెంచిరి. వారు రోజుకొక వేషమువేయుచు, విక్రమదేవు నానందింపఁ జేయుచుండిరి. విక్రమదేవుఁ డొకనాఁడు వారినిచూచి "మీరు నావేషము వేయఁగలరా?" యని యడుగ వారు "సరే. అట్లువేసెద" మని యంగీకరించిరి. మఱుచటి దివసమున ఆవేషగాండ్రు విక్రమదేవు వేషమువేసి, రాజును మెప్పించిరి. విక్రమదేవు పరమానందభరితాత్ముఁడై "సరే! బాగున్నది. మీరు ఱేపు రాజ కళింగగంగు వేషము వేయవలయు" నని చెప్పఁగా నావేషగాండ్రు "ప్రభూ! మేమెప్పుఁడును రాజ కళింగగంగును చూచియుండలేదు. మాసముదినములు గడువీయవలయు" నని కోరిరి.

రాజ కళింగగంగు చాల శీవి గలవాఁడని వినియున్న యావేష గాండ్రకు ఆందోళన ముదయించెను. వారి నాయకుఁ డెందఱిని తరిఫీజు చేయుసాగెను గాని యెవ్వరును సమర్థతతో నావేషము నభినయింతురని తోఁచలేదు. గడువుదినము సమీపించినకొలఁదిని నాయకుని చిత్తమునఁ గలవరమధికము కాసాగెను. అతఁడు ఏవేషగాఁడైనను రాజ కళింగ గంగు వేషము వేయుచోఁ జాలధనమిచ్చెద" నని ప్రకటించెను. ఆ చాటింపు రాజ కళింగగంగు వినుబడెను. అతఁడు వెంటనే యా వేషగాండ్రకడ కరిగి, తానావేషము ధరింపఁగలనని చెప్పెను. నాయకుఁడు సంతసించి, రాజ కళింగగంగు ధరించియున్న మలినవసన ములఁ దొలఁగింపఁజేసి పరిశుభ్రమైన భోజనముఁ బెట్టింపసాగెను. వారము రోజులలో రాజు సహజస్వరూపమునొంది, తనశీవిని చూపగా వారు "ఆహా! ప్రత్యక్షముగా రాజ కళింగగంగే వచ్చి యభినయించెనా యని తోఁచుచున్నది; మహారాజుగారు నిజముగాఁ బ్రశంసించి యీసారి విశేషముగా మనలను బహూకరించును" అని తలపోసెను. పురములోని వారందఱును, రాజేంద్రుఁడగు విక్రమదేవుఁడును గూడ రాజ కళింగగంగు వేషమును జూచుట కువ్విళ్ళూరుచుండిరి!

ఆవేషము మఱింతచక్కఁగానుండుటకై నాయకుఁడు విక్రమదేవు ననుజ్ఞఁబడసి కోటలోనున్న రాజకళింగగంగు శిరోవేష్టము, కరవాలము, అశ్వములను గొంపోయెను. క్షురకుఁడు ప్రదర్శనము నాటి యుదయమునవచ్చి రాజ కళింగగంగు గడ్డముఁదీసి, తన ప్రభువును గుర్తించి "మహారాజా! ఎన్నాళ్ళకుఁ దమదర్శన భాగ్యమునొందితిని!" అని సాశ్చర్యముగా ననెను. రాజ కళింగగంగు "ఓరీ! బిగ్గఱగా నేమియుననకుము. ఏమి విచిత్రము జరుగునో చూచుచుండు" మనెను.

రాత్రి ప్రదర్శనమేర్పాటు చేయబడియెను. రాజకళింగగంగు దివ్యాంబరాభరణ భూషితుఁడై శివిమెఱయ నిటునటు తిరుగుసరికి విక్రమదేవుఁడుమతక్కగలవారలును మహదానందభరితాంతరంగులై 'సెబాస్! చాలబాగున్న' దని మెచ్చుకొనసాగిరి. రాజకళింగగం గిటునటు లొయ్యారముగ హయమునెక్కి తిరుగుచు కరవాలము ఝళిపించుచు నాఖడ్గముతో విక్రమదేవుని కంఠముఁదెగనరికెను. సభ లోనివారందఱు నిశ్చేష్టులై చూడసాగిరి. పరిచారకులు కళవళపడిరి.

రాజకళింగగంగు 'మీరెవ్వరు నేమియు సంశయింపనక్కఱ లేదు. నేనే రాజ కళింగగంగును. శత్రురాజుల యధీనమునుండి రాజ్యమును పొందిన నేనే మీరాజును' అని పలికి, విక్రమదేవుని యంత్య క్రియలు జరిపెను. ఈవృత్తాంతమునాలకించి, వంగదేశమునుండి విక్రమదేవుని కుమారుఁడు ప్రచండసైన్యసమేతుఁడై వచ్చి రాజ కళింగగంగు నెదుర్కొని యుద్ధముచేసెనుగాని, భీమకవియాశీర్వచనాను సారముగ విజయము కళింగగంగునకే లభించెను. విజయానంతర మైన నాతఁడు వేములవాడ భీమకవిని మఱువక విశేషముగ బహూ కరించి, యెల్లప్పుడు విధేయుఁడై యుండసాగెను.

---

7. చొక్క భూపతి

రాజనరేంద్రుఁడు రాజమహేంద్రవరము నేలుచున్నపుడే హేలా పురమను పేరుగల వేలూరునకు సమీపముననున్న పెదవేఁగి యను పట్టణమును రాజధానిగాఁ జేసికొని చళుక్యవంశజుఁడగు చొక్క భూపాలుఁడు పరిపాలన మొనరించుచుండెను. భీమకవి యొకనాఁడు పెద వేఁగిఁ బోయెను. చొక్కభూపాలుడు భీమకవి తనపురికి వచ్చి

నాఁడని యెఱింగి, సగౌరవముగాఁ దన యాస్థానమునకు రమ్మని యాహ్వానించెను.

భీమకవి యారాజేంద్రుని కొలువుకూటమునకుఁ బోయెను. చోక్కభూపతి యాతనిం గాంచి 'కవిశేఖరా! నీవేమన్న నది జరుగునని వింటిని. నాయెడ సౌహార్దమూని యీపందిరిస్తంభము చిగురించునట్లు చేయుఁగా' యనెను భీమకవి వెంటనే యీపద్యముఁ జదివెను—

శా. ఆసీతాభ్యుపదాన శృంఖలపదాభ్యాలంబిత స్తంభమా
నేనే వేములవాడభీమకవి నేనిన్ జిత్రకూటంబులో
భూనవ్యాపితపల్లవోద్భవ మహాపుష్పాపగుచ్ఛంబులన్
నానాపక్వఫల ప్రదాయివగుమా నాకల్పవృక్షాకృతిన్.

ఆ స్తంభ మాయుత్తరక్షణముననే పూలంగోడను, నాకులతోడను చిగిర్చి, చోక్కభూపతికి నేత్రపర్వముఁ గావించెను. 'ఆస్తంభము మఱల నెప్పటిరీతినే యుండునట్లు చేయు' మని చోక్కభూపతి వచింప, భీమకవి యిట్లు చదివెను—

ఉ. శంభువరప్రసాద కవిసంఘవరేణ్యుఁడనైన నావచో
గుంభనమాలకించి యనుకూలతనొంది తనూనభావనన్
గుంభిని జొక్కనామ నృపకుంజరు పందిటిమల్లెసాలకున్
స్తంభమురీతి నితనువుదాలిచి యెప్పటియట్లయుండుమా.

ఇట్లు చదివినంతనే యాపదిరిస్తంభ మెప్పటివలె నయ్యెను. చోక్కభూవరేణ్యునకు భీమకవిపై నపరిమితగౌరవభావ ముదయించెను. ఆకవివతంసు నాతఁడు కొంతకాలమైనఁ దనయాస్థానమున నుండఁగోరెను.

భీమకవి చోక్కనృపాలుని యాస్థానమున నుండెను. సాహిణి మారుఁడను శత్రురాజు పెదవేఁగిపై బ్రహ్మాండమగు సైన్యమును

చోడ్గొనివచ్చెను. రాజమహేంద్రవరము నేలుచుండిన రాజనరేంద్రుఁడు దేవపక్షమువారికిని సాహాయ్యముఁ జేయక తటస్థముగా నూరకుండెను. ఉద్దండపురముకడ భయంకరసంగ్రామము జరిగెను. చోక్కభూపాలుఁడు ధైర్యసాహసములతో పోరాడినను, సాహిణిమారుని సైన్యమసంఖ్యాకమై యుండుటచే జయించుట దుస్సాధ్యముగానుండెను. చోక్కభూపతి భీమకవి నుద్దేశించి ' మహాత్మా ! ఈరణము ముగియు నట్లుతోఁచదు. నాకు జయము కలుగునట్లనుగ్రహించవే ' యని వేఁడుకొనెను. భీమకవి వెంటనే యీపద్యముఁ జదివెను.

ఉ. చక్కఁదనంబు దీపియగు సాహిణిమారుఁడు మారుకైవడిన్
బొక్కపడంగలండు చలముంబలముం గలయాచళుక్యవున్
చోక్కనృపాలుఁ దుగ్రుఁడయి మాముక్కలమంటలురాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరుని మీఁదికివచ్చిన రిత్తపోవునే.

ఈ పద్యపఠనముఁ బూర్తి యగుసరికి సాహిణిమారుఁడు నిలువునను మండిపోయెను. ఆతఁడు మృతినొందగనే సైన్యము చెల్లాచెదరై పలాయన మొనరించెను. విజయము చోక్కభూపతికే లభించెను. భీమకవి నీతఁడు విశేషముగ బహూకరించి, తన జీవితకాలములో నెల్లపుడు నాతనికి విధేయుఁడై యుండెను.

---

8 మాచనమంత్రి

ఈ మాచనమంత్రి ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. సింగన యీతనితండ్రి. తల్లి లక్కమాంబ. ఈమాచనమంత్రి రాజేంద్ర చోడుని యమాత్యుఁడును, దండనాథుఁడునై యుండెను. వేములవాడ భీమకవి యొకనాఁడు మాచనమంత్రి యింటికేగెను. ఆ సమయ

మున రాజకార్యాలోచనా మగ్నుఁడై యుంటచే భీమకవిని పలుకరింపఁ డాయెను. పదగర్వితుఁడై తనతో సంభాషింపలేదని యూహించి, మాచనమంత్రిని కొంచెము మందలించినట్లు అర్థమిచ్చు నీపద్యములఁ జదివెను—

సీ. న్యాయంబుదప్పని నరపతి నరపతి
నరపతిపాలించు నాఁడు నాఁడు
నాఁడెఱింగినదొర పోఁడిమి పోఁడిమి
పోఁడిమి సాబగైన బుధులుబుధులు
బుధులు సంభావించు పురుషుండు పురుషుండు
పురుషోత్తముని మీఁది బుద్ధి బుద్ధి
గీ. పొలఁతి యట్టిదకలవాని కలిమి కలిమి
కలిమి చలమని తెలిసిన తెలివి తెలివి
భానునిభ తేజ ! లక్కమాంబాతనూజ
మనుజమందార సింగన మంత్రిమాచ.

సీ. కులమును రూపును గుణమునుగల్గిన
యింతి నిల్లాలుగా నేలవలయు
వీర్యంబు హితమును వెరవునుగల్గిన
పురుషుని బంటుగాఁ బ్రోవవలయు
స్త్రీపెంపువాటింప మోవక కలిమియై
నిలయేలు రాజును గొలువవలయు
అఖిలంబు నెఱిఁగి దయాళుఁడై పెంపొందు
మూర్తి సద్గురుఁడంచు మ్రొక్కవలయు
గీ. కాన నిన్నిగుణంబులు కలిగెనేని
కానియెడఁ బుత్రునందు భూపాలువలన

గురునిపట్టిన సౌఖ్యంబు గూరుటరుదె?
మనుజమందార సింగనమంత్రి మాచ॥

సీ. అర్థులయెడలఁ బ్రత్యర్థుల యెడలను
వెఱపెఱుంగనివాఁడె వీరవరుఁడు
సతులసన్నిధి మహీపతుల సన్నిధియందుఁ
దత్తరింపనివాఁడె ధైర్యవరుఁడు
ధన మగ్గలంబైన జపమగ్గలంబైన
గర్వమొ దనివాఁడె కార్యవరుఁడు
శివునిమీఁదనైనఁ గేశవునిమీఁదనైనను
దలఁపునిల్పినవాఁడె తత్త్వవిదుఁడు

గీ కాన నిట్టివివేకంబు గలిగిమెలఁగు
పురుషు లిహపరసౌఖ్యముల్ పొందువారు
భానువిభతేజ లక్కమాంబాతనూజ
మనుజమందార సింగన మంత్రిమాచ.

సీ. ఉద్యోగహీనుఁడై యుండెడి మనుజుని
బ్రోవంగఁజాలఁడే దేవుఁడైన
ధరఁ గృతఘ్నుండైన నరునివర్తనచూచి
క్రక్కదేవచ్చిన కుక్కయైన
అత్యంత ధనలోభియగువాని యెడఁబోసి
నవసివర్తిలవె ప్రాణంబులైన
అఖిల జగద్ద్రోహియగువాని కలుగదే
కృపచాలఁ గల్గిన తపసులైన

గీ. గాననుద్యోగియై కృతఘ్నతకుఁబాసి
వెలయలోభంబు విడిచి జీవులకునెగ్గు
నేయకుండెడువాఁడు వశిష్టుడంద్రు
మనుజమందార సింగన మంత్రిమాచ.

సీ. సంపద్ఘ్నుని జేయఁజనదు కృతఘ్నుని
సైన్యాధిపతిఁజేయఁ జనదుభీతి
కపటాత్ము నాత్మీయుగాఁ జేయవలదు
సన్మంత్రిమెఱిఁగింపఁ జనదుసభల
కార్యంబు లూహింపఁగాఁ దవివేకితో
గాము వంచకుఁ గార్యకర్తఁజేయ
పాపాత్ముఁ బరమిత్రు భక్తిహీనుని
వలవదు పరిచార్యవర్తిఁజేయ
గీ. అన్ృతభాషణుచేత మూర్ఖునిచేత
లోలమతిచేత నత్యంతలోభిచేత
వినినకార్యంబు వలదు విశ్వసింప
మనుజమందార సింగన మంత్రిమాచ.

సీ. ఈలోకవుసుఖంబు నాలోకవుసుఖంబు
సతిచేత సుతుచేతఁ జాలఁబడసి
మేనురోగంబును లోని రోగంబును
వెజ్జుచే వేల్పుచే నుజ్జగించి
సురతర్పణంబు భూసురతర్పణంబును
భక్తిచే శక్తిచేఁ బరగఁజేసి
అతిసుకృతంబును నభిమతార్థంబును
నీతిధైర్యంబుల నెఱయఁజేసి
గీ. తొల్లి చన్నమహాత్ముల త్రోవదెలిసి
తప్పకుండ మెలఁగువారు తత్త్వధనులు
భానునిభతేజ లక్కమాంబాతనూజ
మనుజమందార సింగన మంత్రిమాచ.

సీ. కులమున నధికుఁడై గుణవంతుఁడయ్యెనా
యాకారహీనుఁడై యలరుచుండు
నాకార లక్షణంబంతయుఁ గల్గెనా
యోగ్యతలన్నియు నొప్పుచుండు
యోగ్యతలన్నియు నొప్పుచునుండెనా
గర్వాంధకారంబు గప్పియుండు
గర్వాంధకారంబుఁ గప్పకయుండెనా
యనుకూల సతిలేక యొనయుచుండు
గీ. కొమ్మగలిగిన సంతతి కొఱకువగచు
పుత్రసంతతి మొదలుగఁబొందె నిన్ను
భానునిభతేజ లక్కమాంబాతనూజ
మనుజమందార సింగన మంత్రిమాచ

ఈపద్యముల నాకర్ణించి మాచనమంత్రి నిరతిశయానంద భరితాత్ముఁడై భీమకవి నుచితరీతిని సత్కరించెను. ఆయమాత్యవరేణ్యుఁ డిచ్చిన ధనముతో భీమకవి బీదల కన్నవస్త్రదానముఁ జేసెను.

---

9. రణతిక్కన.

రణతిక్కన యనియు, ఖడ్గతిక్కన యనియు పేర్గాంచిన యీమహాశూరుని తండ్రి సిద్ధయామాత్యుఁడు; తల్లి మైలమాంబ. పెంచుకొన్నతల్లి పోలమాంబ. కన్నతల్లి మైలమాంబకు భీమన యను నందనుఁడుకూడ కలఁడు. ఆతఁడును రణతిక్కనయుఁగూడ నెల్లూరు నకుఁ బ్రభువైన మనుమసిద్ధిరాజునొద్ద దండనాధులుగనుండిరి భారత రచయితయగు తిక్కనసోమయాజి యీతని పినతండ్రికుమారుఁడు. వీరి రువురును మనుమసిద్ధిరాజు కాలమున కవితిక్కన, ఖడ్గతిక్కన యని జగ ద్వినుతిఁగాంచిరి. ఆర్వేలనియోగిబ్రాహ్మణులు వీరు.

ఒకప్పుడు మనుమసిద్ధిభూపాలునకు ఎఱ్ఱగడ్డపాడు నేలుచుండిన కాటమరాజునకును పోరాటముం దటస్థించెను. మనుమసిద్ధిరాజునకుం గాటమరాజు కొంతపుల్లరి నిచ్చుచు తనపశువులను రాజుకుం జెందియున్న బీడులో మేపుకొనుచుండెను. ఈపుల్లరి నిచ్చువిషయములో నేదియో తగవు గా మనుమసిద్ధిరాజునకును కాటమరాజునకును పంచలింగాలపాడు అనుచోట బ్రహ్మాండమగు సంగరముజరిగెను. మనుమసిద్ధిరాజు సైన్యమునకు దండనాథుండుగానున్న రణతిక్కన యుద్ధముం జేయు నరిగి, తనసైన్యములు కాటమరాజు సైనికులచేం జిందరవందరగావింపంబడగా మఱలం గ్రొత్తసైన్యములం గూర్చుకొని రణభూమికేగుట యుక్తమనియెంచి తిరిగి యింటికివచ్చెను.

రణతిక్కనకు మేనత్తకుమారుండగు వేములవాడ భీమకవి యానమయమునకే నెల్లూరునకుం బోయియుండెను. రణతిక్కన రణరంగమునుండి విజయముపొందకుండ తిరిగివచ్చెనని యింటిలోనివా రందఱును గ్రహించిరి. "స్నానమునకు జలము సిద్ధముచేయు" మని పలుక నాతనిభార్య చానమ్మ యచ్చటనులకమంచము, పసుపు కుంకుమ నుంచెను. అదియాతండు చూచి "ఇదియేమి? ఆడువారు స్నానముచేయునపు డుండవలసిన వన్నియు నుంచితి?" వని ప్రశ్నింప, నామె "మనయింటిలో మీతల్లియు, నేనును మాత్రమే యింతవరకు స్త్రీలమైయుంటిమి. కదనస్థలినుండి అపజయమునొంది యింటికిం దిరిగి వచ్చినమీరుకూడ నాడువారిలోనే లెఖకదా! అందుచే ముగ్గురము నాడువారమైతిమి" అనెను. భీమకవి ఖడ్గతిక్కనంజూచి, యీక్రింది పద్యమును జదివెను.

క. పగఱకు వెన్నిచ్చినచో
నగరేనిను మగతనంపు నాయకులెందున్

ముగురాడు వారలై తిరి
వగపేటికి జలకమాడ వచ్చినచోటన్.

ఖడ్గతిక్కన భోజనముకడ కూర్చుండ తల్లి విఱిగినపాలను బోసెను. 'అమ్మా! పాలువిరిగినవే?' మని రణతిక్కన ప్రశ్నింపఁగా, నామె—

క. అసదృశముగనరి వీరుల
మసివుచ్చక విఱిగివచ్చు మగపందక్రియన్
గసవున్ మేయఁగఁబోయిన
పసులున్ విఱిగినవి తిక్క! పాలున్ విఱిగెన్.

తల్లికూడ యట్లనినంతనే వీరావేశవివశుఁడై రణతిక్కన భోజనము నసంపూర్తిగానే విడిచి, చేయిఁకడిగికొని అశ్వారూఢుఁడై సంగ్రామరంగమునకరిగిఁ ప్రచండమార్తాండునిభంగి మెలంగి యనేక శత్రుసైనికుల దునిమి తాను వీరస్వర్గ మలంకరించెను.

భీమకవి రణతిక్కన శౌర్యసాహసపరాక్రమముల నిట్లు వర్ణించి యున్నాఁడు—

చ. పదటునవాజి రాహుత్తులపై దుమికింపుచుఁ దిక్కఁడార్చినన్
బెదరి పరిభ్రమించికదుఁ బిమ్మటవీరులు భీతచిత్తులై
యదెయిదె! వాలువాల్మెఱుఁగులల్లదె! యల్లదె యాతఁడంచనన్
గొదుగక యాజినేసె రిపుకోటులకందఱకన్నిరూపులై.

ఉ. చిక్కక మన్మసిద్ధి విభుచేమునుగొన్న ఋణంబుఁదీర్చుమా
తిక్కనమంత్రి సోమశిలదేవరసాక్షిగఁ బెన్నసాక్షిగా
నెక్కినవాజిసాక్షిగ మహిన్నుతికెక్కిన కీర్తిసాక్షిగా
స్త్రిక్కక మారుకొన్న రణశూరులు సాక్షిగఁ గొండసాక్షిగన్.

సీ. ధైర్యంబు నేమేనఁదగిలి యుండుటఁజేసి
చలియించి, మంధరాచలము తిరిగె

గాంభీర్య మెల్లనీ కడనయుండుటచేసి
కాకుత్థ్సుచే వారికట్టువడియె
జయలక్ష్మి నీయురస్థలిని యుండుటజేసి
హరిపోయి బలిదాన మడుగుకొనియె
ఆకార మెల్లనీ యందయుండుటఁజేసి
మరుఁడు చిచ్చునఁబడి మడిసిచనియెఁ

గీ. దిక్క దండనాథ ! దేవేంద్రపురికిఁపో
వరుగుటెఱిఁగి నగము తిరుగుటుడుగు
నబ్ధికట్టువిడుచు నచ్యుతుకోదమాను
మరుఁడు మఱలఁగలుగు మగలరాజ !

సీ. నందినిఁ బుత్తెంచె నిందుశేఖరుఁడనీ
వన్న ! యేతెము తారాద్రికడకు
గరుడుని బుత్తెంచె నరహరి రావయ్య
నగసిద్ధతిక్క ! కైవల్యమునకు
హంసను బుత్తెంచె నజుఁడు నీకడకును
భయకులమిత్ర ! రా బ్రహ్మసభకు
ఐరావతమునంపె నమరేంద్రుఁ డిప్పుడ
దివమునకేతెమ్ము తిక్కయోధ!

గీ. యనుచు వేఱువేఱ యర్థితోఁ బిలువంగ
వారు వీరుఁగూడి వచ్చివచ్చి
దివ్యయోగియైన తిక్కనామాత్యుఁడు
సూర్యమండలంబు సొచ్చిచనియె.

ఉ. వెన్నెలలేని రాత్రియు రవిప్రభలేనిదివంబు నీరులే
కున్న సరోవరంబుఁ గ నొప్పగు దీపములేని యిల్లున

విన్నదనంబునొందె మనవిక్రమసింహపురంబు చూడఁగాఁ
బన్నమచంద్రుఁ బోలుమన పోలమతిక్కఁడు లేమినక్కటా

ఉ. ఏమితపంబుఁజేసి పరమేశ్వరు నేమిటఁ బూజచేసిరో
రామునితల్లియున్ బరశురాముని తల్లియు భీముతల్లియుఁ
గాముని కన్నతల్లియును గంజదళాక్షు ననుంగుదల్లియున్
శ్రీమహిత ప్రతాపుఁడగు సిద్ధయతిక్కనఁ గన్నతల్లియున్.

ఉ. శ్రీలలరార శత్రువులఁ జెండిరివార్యులు మంత్రివర్యులా
ర్వేలఘనుల్ మతిన్ నిరలవేఱ్పుదొరల్ ముకమాదిమెచ్చిరో
లాలిత శౌర్యధైర్యజయలక్ష్మి క్రియంజన నిన్వరించె నీ
లీలలు హెచ్చెఁ దిక్కనికళేబరమా యికనిల్చియామమా.

నెల్లూరున కనతిదూరమునఁ దిక్కపాడు అనుస్థలమున నిప్పటికిని రణతిక్కన శిలాప్రతిమను జూడగలము భీమకవి రచించిన పద్యముల వలననే తిక్కన ధైర్యసాహసపరాక్రమములు ప్రస్ఫుటమగుచున్నవి. మహాపురుషులు జీవితముల నిరంతరానరింద సంధాయకములు, స్మరణీయములుగదా!

---

10. ఒక చాటువు.

భీమకవి సంతర్పణకుఁ దన్ను మొదట రానీయక పిదప బ్రతిమాలి గొంపోయినపుడు చదివిన చాటువునందలి యర్థమిది. పద్యములో 'గడియలోపల డాడికడఁగి ముత్తువియగాఁ దిట్టినమేధావి భట్టుకంటె' అని యున్నందువలన సాళువ పెద్దతిమ్మనృపాలుఁ డను పదునైదవ శతాబ్దమునందలి రాజేంద్రునిగురించి యీపద్యమును మేధావిభట్టు వ్రాసెనని గ్రహింపవచ్చును.

క. సాళువ పెదతిమ్మ మహీ
పాలవరుఁడు వీఁడెవచ్చెఁ బద్యమువ్రాయన్
గేలనులేదా కొక్కటియుఁ
దాళమమూత్తువియు లగుచు ధరణింబడుమా.

'రెండుగడెల బ్రహ్మదండి ముండ్లన్నియుఁగా దుల్లఁదిట్టినకవి మల్లుకంటె'

గుడియన్నన్నృపతి పదవశతాబ్దములోఁ గొండపల్లిని పాలించెనని యొక శిలాశాసనమువలనఁ దెలియుచున్నది.

క. గుడియన్న నృపతిఁబొడఁగన
నడువంగా, గొండపల్లినగరి పడమటన్
గుడిమెడ మడమఁగాడిద
జెడుముండులు బ్రహ్మదండిచెట్టున దుల్లన్.

బడబాగ్నిభట్టు చెఱువునందలి నీరింకిపోవు పద్యముఁ జెప్పెను. జలమున నర్ఘ్యము విడుచుచు నుంగరము చెఱువులోఁ బడిపోయినపుడు వెదకివెదకి వేసారి బడబాగ్నిభట్టు యీపద్యముఁ జెప్పెను—

క. బడబానల భట్టారకు
కుడిచేయుంగరము రవికి గొబ్బునయర్ఘ్యం
బిడివేళ జాఱినీలో
బడిమె తటాకమ నీరెబాయుము వేగన్.

---

11. భీమకవి కాలము.

భీమకవి జీవించియున్న కాలమునుగూర్చి పలువురు పలురీతుల వ్రాయుచున్నారు. అప్పకవీయము రచించిన సూర్యప్పకవి తనగ్రంథమున నిట్లుదహరించినాఁడు.

గీ. ఆంధ్రశబ్ద చింతామణివ్యాకరణము
ముందురచియుంచి లత్సూత్రములఁ దెనుంగు
బాసచేఁజెప్పి నన్నయభట్టుతొల్లి
పర్వములుమూఁడు శ్రీమహాభారతమున.

గీ. భారతముఁ దెనిగించుచుఁ దారచించి
నట్టి రాఘవపాండవీయము నడంచె
ఛందమునడంపనీ ఫక్కిసంగ్రహించె
ననుచు భీమన యొంతయునడఁచెదాని

అదిగాక మఱియును—

ఉ. ఆదిని శబ్దశాసన మహాకవిసెప్పిన భారతంబులో
నేదివచింపఁగా బడియెనొందును దానినెకాని సూత్రసం
పాదనలేమిచేఁ దెలుఁగుపల్కుమతెక్కడఁ గూర్చిచెప్పఁగా
రాదని ద్రాక్షపాటికవిరాక్షసుఁడీ నియమంబుఁ జేసినన్.

క. ఆమూఁడు పర్వములలో
నామాన్యుఁడు నుడువుతెనుఁగు లరసికొనికృతుల్
దామురచించిరి తిక్కను
భీమణి మొదలైన తొంటితెనుఁగుకవీంద్రుల్.

గీ. రాజరాజనరేంద్ర తనూజుఁ డార్య
సఖుఁడు సారంగధరుఁడు శైశవమునందు
నన్నయరచించునెడ, బరనంబొనర్చె
నన్యు లెవ్వరెరుంగరీ యాంధ్రఫక్కి

క. ఆదిని భీమకవీంద్రుఁడు
గోదావరిలోనఁ గలిపెఁ గుచ్ఛితమున నా
మీఁదఁట రాజనరేంద్ర
క్ష్మాదయితుని పట్టిదాని మహిఁవెలయించెన్

ఈపద్యములవల్లన వేములవాడ భీమకవి రాజనరేంద్రుఁడు, నన్నయభట్టుల కాలముననే యుండెనని నిర్ధారణ యగుచున్నది— శ్రీనాథుఁడు వ్రాసిన పద్యమునుగూడ గమనింపఁదగును—

సీ. వచియింతు వేములవాడ భీమనభంగి
నుద్దండలీల నొక్కొక్కమాటు
భాషింతునన్నయభట్టుమార్గంబున
నుభయభాషాప్రౌఢి నొక్కమాటు
వాక్రుత్తుఁ దిక్కయజ్వప్రకారము రసా
భ్యుచితబంధమున నొక్కొక్కమాటు
పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని త్రోవ
సూక్తి వైచిత్రి నొక్కొక్కమాటు

గీ నైషధాది మహాప్రబంధములు పెక్కు
జెప్పినాఁడవు మాకు నాశ్రితుఁడవనఘ
యిపుడు చెప్పఁదొడంగిన యీప్రబంధ
మంకితముసేయు వీరభద్రయ్యపేర.

ఇందువలన శ్రీనాథునకు భీమకవి పూర్వుఁడేనని బోధపడు చున్నది. భీమకవి సంస్కృతమున రచించిన యొక జ్యోతిషగ్రంథమును దెనిఁగించుచు నందిక్రింది సీసమాలిక నుదహరించెను. దీనివలన భీమకవి జననకాలము గ్రహించుట కవకాశ మొదవుచున్నది.

సీ. శ్రీకరంబై ధర జెలువుఁగాంచినయట్టి
భీమపురంబునఁ బ్రేమమీర
భీమేశ్వరుండును బ్రియముతో భక్తుల
కోర్కులొసంగుచుఁ గొమరుమిగుల
నొకనాఁడు తత్పురి యువతులుగొందఱు
భక్తి భీమేశ్వరు భవనమునకు

బోయి పుత్రులచేడ ముగ్ధత్వమునఁ బొక్క
విధవకుమారుని వేడ్కఁ గోర
నాలేమ ముగ్ధతకపహసించుచు నల
భీమేశ్వరుఁడు పుత్రుఁ బ్రీతి నొసఁగ
నాకాంత గర్భిణియై కాంచెఁ దనయునిఁ
గలియుగాదినిఁ ద్రేమ కడలు కొనఁగ
ప్రభవ వర్షంబున శ్రావణమాసంపు
శుక్లపక్షంబున శోభనంబు

మీఱఁ బంచమి శుక్రవారంబునను హస్త
యుందుఁ గన్యాలగ్నమందు వెలయ
విలివెట్టి రక్కాంత విధవయై పుత్రునిఁ
గాంచెనటంచును గడమజనము
నంత దత్తనయుండు నైదేండ్ల బాలుఁడై
పురి బాలకులతోడ బోనఁగనాఁడ
జనులెల్ల గోళకుండని నిందచేసిన
రోషించి యాతండు దూషితయని

ప్రాయెత్తి తనతల్లి నేయఁబోయినయది
భీమేశ్వరుఁడు దయపెద్దఁగలిగి
ప్రత్యక్షమై వత్సరమ్మని తగఁ జేరి
పశుపక్షి మృగములఁ బ్రాణికోట్ల
గలిగించు శక్తియుఁ గరమొప్ప జనులకు
బిడ్డనాయువుఁ బెంపుఁ దనర
నంపదలొసఁగెడు సామర్థ్యమును నిడి
కానిది యానని యైనదెల్ల

గాదవినట్టులఁ గావించుబలమును
మునురాఁగలుగు నదియును దెలుపఁగ
బ్రావీణ్యమునునిచ్చి ప్రబలుము నీవని
వరమిచ్చెఁ బదియాఱు వర్షములకు

....

నతఁడొట్లుచెప్పిన నట్లుచేయుచునుండె
నరిలేనికీర్తిచే జగతివెలసి

గీ. యతఁడు చెప్పిన శాస్త్రమందధికభక్తి
కలిగి నిజమనితలఁచిన గలుగుశుభము
కోర్కెలెల్లను ఫలియించు గురుతరముగ
సకలజనులకుఁ దప్పదు జగతిలోన

భీమకవి జన్మస్థలమగు వేములవాడ యిప్పటికి వేఁగులవాడయనుపేరుతో నొప్పుచున్నది. వేములవాడకు సమీపముననున్న దక్షవాటికనాఁబడు దాక్షారామమును గూర్చియు, భీమేశ్వరాలయమును గుఱించియు భీమఖండ కాశీఖండములం దిట్లువర్ణితమైయున్నది.

భీమఖండములో:—

సీ. జహ్నుకన్యాతీర సన్నివేశమునకు
దక్షిణాంభోరాశి తటముసాటి
కమనీయమణి కర్ణికాలప్రవాహమునకు
సప్తగోదావరి జలముసాటి
కవికరక్షకుఁడైన కాలభైరవునకు
బ్రికట పాతాళభైరవుఁడుసాటి
విశ్వాధిపతియైన విశ్వనాయకునకు
భీమనాథేశ్వర స్వామిసాటి

గీ. మోక్షవిభవంబునకు సాటి మోక్షలక్ష్మి
భోగమహిమంబునకు సాటి భోగమహిమ
వారణాశికి శ్రీదక్షవాటమునకుఁ
దారతమ్యంబు చర్చింప ధర్మమగునె?

కాశీఖండములో—

సీ. పట్టిస శ్రీవీరభద్రేశు సేవించి
తిలసోమనాథునంఘ్రులకు నెరగి
పురశాసనుననంత భోగేశ్వరస్వామి
హిమశైలకన్యకాధీశుఁ గొల్చి
పద్మాద్రిపై రుద్రపాదంబులర్పించి
చేరిమార్కండేయ శివుభజించి
కోటిపల్లితీర్థ కుండలాముఖముల
నర్కేందుదరు విరూపాక్షుఁ దలఁచి

గీ. పల్వనస్థానమున భూతభర్త నిలిపి
కణకగాంతేయమున వృద్ధగంగఁ గ్రుంకి
దక్షవాటిక సప్తగోదావరమున
మునిఁగి భీమేశ్వరునిగాంచె మునివరుండు.

భీమఖండమున:—

సీ. గజచర్మ మెన్నఁడోకాని నిచ్చలుగట్టు
పసిడికమ్మలపట్టు పచ్చడంబు
భసితమెన్నఁడోకాని ప్రతిబింబమునయందు
మలయజంబు కురంగమదముఁగూర్చి
నిడుదపాములరాజు తొడవులెన్నఁడోకాని
తారహారములు నిత్యముధరించు
నృకరంగరుండమాలిక లెన్నఁడోకాని
ధరియించు కల్హారదామమెపుడు

గీ. కాటనదుచక్రినెన్నఁడో కానియుండు
దక్షవాటి సువర్ణసౌధములమీఁద
నెన్నఁడో పిశాచులకుఁగాని యిందుముఖుల
కెల్లకాలములందు భీమేశ్వరుండు.

సీ. పర్యంతమందార పారిజాతకనీన
రమణీణ నిర్ఘరీసముదయంబు
సరసరసాసిద్ధ వరవారిసంపూర్ణ
గంభీరతరపరిఖాపయోధి
ప్రబల చింతారత్న పాషాణసంఘాత
వప్రరేఖాచక్ర వలయితంబు
గామధేనుసహస్ర కఠినరిఖాంటంక
దళనదంతురిత రథ్యాముఖంబు

గీ. భద్ర పాతాళభైరవ పాలితంబు
గుహవినాయక రక్షణాంకుంఠితంబు
సప్తమాతృకపరివార సంకులంబు
వసుమతీ నూపురము దక్షవాటిపురము.

మ. అదె సంవేద్యము, కోటిపల్లియదె దక్షారామమున్ పట్టణం
బదె, యభ్రంకషసౌధకూట ఘనహేలంకానిముసచ్ఛాయనం
పద సొంపారెడు భీమలింగము మహాప్రాసాద భూమీధరం
బిదె; సప్తర్షినదీప్రవాహమిదె సంవీక్షింపు మేకాగ్రతన్.

సీ. అగ్రజుండైనను నంత్యజుండైనను
బూబోఁడియైనను బురుషుఁడైన
బరమమూర్ఖుండైనఁ బండితుండైనను
దారిద్ర్యకుండైన ధనికుఁడైన

బలవంతుఁడైనను బలహీనుఁడైనను
ప్రాయంపు వాఁడైన బంగుడైన
నాస్తికుండైనను నస్మృతవాదియునైన
బరగ గార్ధభమైనఁ బందియైనఁ
గీ. గీటకంబైన బకమైనఁ గ్రిమియునైన
పాదపంబైన తృణమైన ప్రాణరహిత
మైరహిని దక్షవనచతుర్ద్వారసీమ
బొందుఁగ్రై వల్య కల్యాణభోగలక్ష్మి.

సీ. దక్షాప్రజాధినాథ మహాధ్వరక్రియా
దీక్షాధిగమపుణ్య దేశమునకు
బ్రహ్మవిష్ణు పురందర ప్రధానసుపర్వ
పరమసంయమి సభాభవనమునకు
దాక్షాయణీయోగ దహనార్చిరున్మేష
సామిధేనీమంత్ర జాతమునకు
వీరభద్రభుజావిహార హేలాసమా
రంభనాటక నాట్యరంగమునకు
గీ. నమృతమ్మయదివ్యతేజ స్స్వయంభులింగ
శాంతభీమేశ్వరౌశ్వ రస్థానమునకు
దక్షవాటంబునకు మోక్షదామమునకు
భోగజన్మస్థలమున కీపురము సరియొ?

సీ. కాంతిసంపదనేల కైవారమొనరింప
విభుబింబమున నుద్భవించిరనఁగ
మాధుర్యగుణమేల మాటిమాటికిఁజెప్ప
నమృతాబ్ధి నవతారమందిరనిన

నేదోవి శేషంబు తెలుఁగుపల్కఁగనేల
విద్యుల్లతలలోన. వెడలిరనిన
మోహనాకృతియేల మునుపూడికొనియాడ
బుష్పచాపుని వింటఁ బుట్టిరనిన
గీ. సంభవించిరి గంధర్వజాతిననిన
గలితనంబేల పెన్నాటకంబునేయ
ననగ భీమేశ్వరునిగొల్తు రప్పురమున
సానులనుపేరి యప్సరచ్ఛందవ్రముఖులు.
సీ. ఒకవేళ ధరియించు యువనాశ్వుఁడచ్చిన
కట్టాణిముత్యాల కంఠమాల
మాంధాతృఁ డిచ్చిన మాణిక్యఖచితకే
యూరంబు ధరియించు నొక్కవేళ
నిక్ష్వాకుఁడిచ్చిన హేరాంకరంబుల
యుంగరంబులధరించు నొక్కవేళ
ఘనచక్రవర్తి యిచ్చిన ప్రవాళంబుల
యొడ్డాణము ధరించునొక్కవేళ
గీ. వేడ్కధరియించు నొక్కొక్కవేళయందు
భరతదుష్యంత నాభాగనహుష
నలభగీరథ నృగఘునానాధదత్త
హేమ మణిభూషణములు భీమేశ్వరుండు.
సీ. దక్షవాటీ మహాస్థానంబులోలేని
యమరు లేస్థానంబునందులేని
దక్షవాటీ మహా స్థానంబులోలేరు
యర్థ మేస్థానంబునందులేదు
దక్షవాటీ మహాస్థానంబులోలేని
యమృత మేస్థానంబునందులేదు

దక్షవాటీ మహా స్థానంబులోలేని
యజ్ఞ మేస్థానంబునందులేదు
గీ. దక్షవాటిక సకలతీర్థముల కిరవు
దక్షవాటిక సకలవిద్యలకు గరిడి
దక్షవాటిక విభవంబు తానకంబు
దక్షవాటిక శివుని యంతఃపురంబు

మల్లన విరచించిన రుక్మాంగదచరిత్రమున నిట్లున్నది—

సీ. కామ్యార్థ ఫలసముత్కరకల్ప తరువాటి
దళితపాతకకోటి దక్షవాటి
ప్రణుతకళ్యాణైక గుణమణివ్రజపేటి
ధాత్రికటీశాటి దక్షవాటి
సన్మునీంద్రారామ సస్యమేఘస్ఫోటి
దమితరోగనిశాటి దక్షవాటి
రథవిమానాతపత్రపతాక గజఘోటి
తాపాద్రిశతకోటి దక్షవాటి
గీ. దర్పితాశాలతాకోటి దక్షవాటి
దమరు నిగమావిపురిచేటి దక్షవాటి
ద్వారసేవిత కర్ణాటిదక్షవాటి
రక్షితేందుకిరీటి శ్రీదక్షవాటి.

ఈ పద్యములవలన భీమేశ్వరాలయము వలనఁ బ్రసిద్ధమైన ద్రాక్షా రామమును వేములవాడయు సమీపస్థ గ్రామములే యని బోధ పడుచున్నది.

12. సప్తసప్తాహము.

దాక్షారామమున సప్తగోదావరీతీరమున భీమకవి విశాలము లైన పందిళ్లువేయించి సప్త సప్తాహమని పిలువఁబడు మహాక్రతువు నొనరించెను. అన్ని వర్ణములవారును అహోరాత్రములు పంచభక్ష్య పరమాన్నలముతో భోజనములఁ జేయుచుండిరి. అనుదినము ఏరాజేంద్రు నకో కబురంపుటయు, నాతఁ డానాటికివలయు సంభారములను బంపు టయు జరుగుచుండెను. ఒకనాఁటి రాత్రి కొన్నివేలమంది భోజనము నకు వచ్చినసమయమున వంటబ్రాహ్మణుఁడువచ్చి 'రాత్రిభోజనము లకు ఘృతము చాలదు' అని చెప్పెను. రాత్రివేళ యెవరికి కబురం పిన నెవరు నేయి పంపఁగలరు ? భీమకవి యాలోచించి, యీపద్యముఁ జదివెను—

శా. భీమేశప్రముదంబుసేయఁ గవియా భీమన్న సప్తాహము
ల్నీమంబొప్ప నొనర్చుచుండ నిచటన్ నేయెంతలేకుండెనీ
ధామంబందున నీరిమేల్ ఘృతముగాఁ దత్త్వంబు మాటించినన్
ధీమంతుల్గ్లానియాడ నేయివగుమా ధీసప్తగోదావరీ.

ఇట్లనునరికి గోదావరి యంతయు ఘృతమయమై పోయెను. బ్రాహ్మణులా యాద్యమును పాత్రములతో ముంచి గొనివచ్చి బ్రాహ్మ ణులకుఁ దదితరులకుఁ గూడ సంతృప్తిఁ గలుగునట్లు భోజనములిడిరి. అందఱును భోజనముల నొనరించి, తమ తమ గృహములకు వెడలి నంతనే భీమకవి మఱల నీపద్యముఁ జదివెను—

ఉ. వచ్చినవార లందఱును వారనితృప్తి భుజించివైచినన్
జెచ్చెర సంస్తుతించిరిఁక జెందుమునీ తొలిరూపు నీరమై
పెచ్చుపెఱింగి జీవతతిఁ బ్రీతివహింపఁగ నింద్రజాలమం
త్రిచ్చువిసప్తగౌతమి ! ముదంబలరారఁగ మన్నియుక్తవై.

వెనువెంటనే ఘృతమయమైయున్న గోదావరి యథాప్రకారముగ జలమయమయ్యెను. కవిరాక్షసుఁడగు భీమకవి యొనరించిన సప్తసప్తాహ వైభవమునుగూర్చి ఆప్రాంతజనులు చిరకాలము చెప్పుకొనిరి.

---

13 గోపరాజు రామమంత్రి

వేములవాడ భీమకవి కాలముననే కాకతీయ గణపతిదేవుఁ డను రాజుకడ గోపరాజు రామమంత్రి లేక రామప్రధాని యనఁబడు నియోగిబ్రాహ్మణుఁ డుండెను ఈరామమంత్రి స్వశాఖీయులగు నియోగిబ్రాహ్మణులకే యుపాధికల్పింపఁ దలంచినవాఁడై యదివఱకు కంసాలుల యధీనములోనున్న కరిణీకపుఁబనులను నియోగిబ్రాహ్మణుల కిప్పించెను. అంతమాత్రమేగాక కృష్ణానదీతీరమునఁ బెక్కుభూదానముల నిప్పించెను. భీమకవి యీమంత్రిసత్తముకడ కరిగి యీపద్యములఁ జెప్పెను.

సీ. వీఁడెపో దుష్పారివీరమంత్రి కఠోర
భూధరంబులకు దంభోళిధార
వీఁడెపో కవిరాజ గాఢదారిద్ర్యాంధ
కారంబు లడఁగించు కమలహితుఁడు
వీఁడెపో బహునీతివిద్యానిరూఢిచే
సురగురుఁ గెల్చిన శుభకరుండు
వీఁడెపో చతురబ్ధివేష్టితావనిఁగల్గు
బహుమంత్రికులసార్వభౌమమూర్తి

గీ. ఈతఁడే సర్వదేవతాప్రీతికరుఁడు
ఈతఁడే గోపరాట్కుల శీతభానుఁ

దని కవీంద్రులు పొగడఁగనతిశయిల్లె
మంత్రి జంభారి రామయామాత్యశౌరి.

సీ. తనకీర్తియాచంద్ర తారార్కముఁగ మంత్రి
కులులకుఁ గరిష్ఠకములనొసంగి
నతిథిసంతర్పణ మనుదినంబునొనర్చి
ఖ్యాతిగా హరహరప్రీతిఁజేసె
వర్ణాశ్రమాచార నిర్ణయంబులనెల్ల
వేదోక్తరీతిగా వెలయఁజేసె
ఘనవిప్రవందిమాగధ కవీంద్రులనెల్ల
నగ్రహారములిచ్చి యాదరించె
గీ. నతఁడు శ్రీగోపరాజన్య యాబ్ధిచంద్రుఁ
డనఁగ విలసిల్లెఁ దనపాటి ఘనులుఁవొగడ
మంత్రి దేవేంద్రుఁడనఁగ స్వతంత్రలీల
మంత్రికులహేళి రామయామాత్యమాళి.

ఈరామమంత్రి భీమకవికి శిష్యుఁడై రసవత్తరమైన కవిత్వముఁ జెప్ప గలిగెను. రాజువలన నధికారదానముఁ బరిగ్రహించినాఁడని రామ మంత్రిని గొందఱు వైదికబ్రాహ్మణు లాక్షేపణమొనరించిరి. ఆయధి క్షేపము నాకర్ణించి యిట్లనెను—

ఉ. మానఘనుండు, బ్రహ్మకులమండనమూర్తి పరోపకారి, దు
ర్దాన్న దురాన్నముల్ గొనఁడు, తప్పఁడు స్వామిహితోపకారముల్
దీనులఁద్రోచు బాంధవవిధేయుఁడు డస్సియు వేఁడబోఁడుతా
మానినవేడ్కతోడను సియోగికినిచ్చిన దానమల్పమే.

ఉ. వ్రాయుటచిత్రమా! విక్రృతవైదికమా! నిజదార రక్షణో
పాయముకై నియోగి యిలఁబార్థివసేవ యొనర్చినంతనే
పాయునె వర్ణశీలములు? పాయక యెప్పుడు చిత్రగుప్తుఁడున్
వ్రాయఁడె యెల్లలోకముల వారలుచేసిన పుణ్యపాపముల్.

ఒకనాఁడు గణపతిదేవుని కడకు వాసుదేవభట్టారకుఁడను వయ్యాకరణి వెళ్ళెను. ఆ సమయమునకే భీమకవియు నట కేగి, రాజుపైఁ గొన్ని పద్యములఁ జెప్పగా నారాజపుంగవుఁడు సంతోషభరితాంతరంగుఁడై సత్కరించెను. భీమకవిని సత్కరించినట్లు తన్ను బహూకరించలేదని కుపితుఁడై యా వయ్యాకరణి 'నేను మాత్రముఁ బద్యములల్లలేనా?' యని యీపద్యముఁ జదివెను—

చ. అవగతశబ్దశాస్త్రచయులైన మహాత్ములు పండితోత్తముల్
భువనతలంబునం దధికపూజ్యులు, వారటులుండగూటికై
నవనవకల్పనావిధిక్షణత్వముదోఁప నబద్ధమాడునీ
కవులిల దానపాత్రులయి గౌరవమందుట చూవెచిత్రముల్.

అప్పుడు భీమకవి క్రోధోద్దీపితచిత్తుఁడై —

చ. కవికమలాసనుండు, త్రిజగత్పతియైన పినాకపాణియుఁ
గవియెతలంపగా గవులుకారె పరాశర బాదరాయణుల్
కవికృతపుస్తకగ్రహణ గర్వితులల్పులె? పూజలందగా
గవులట? దానపాత్రులఁట కారట! యిట్టివిపోవిచిత్రముల్.

ఆ వ్యాకరణ శాస్త్రజ్ఞుఁడు 'భీమకవీ! మహాగొప్ప కవీశ్వరుఁడవే' యని కోపముఁబట్టలేక పలికెను 'తమవ్యాకరణములో వీకి, పీకి తేడా లేదుకాఁబోలు' నని భీమకవి హేళనపూర్వకముగా ననెను. ఆ వయ్యాకరణి 'కవిగారూ! వవయోరభేదః అనుసూత్ర మున్నది గాన యట్లంటి' నన అట్లయిన మిమ్ము పాసుదేవ భట్టారకుఁడుగారూ! అని పిలవవచ్చు నన్నమాట.' అని భీమకవి వాక్రుచ్చెను. అతఁడు భీమకవితో వాదించుటవలనఁ బ్రయోజనములేదని గ్రహించి, మాఱుమాటాడక తనమార్గమునఁ దానుబోయెను.

14 మైలమభీమన.

రణతిక్కన పోలమాంబ దత్తత తల్లియనియు, మైలమాంబ తల్లియనియు, నీమెకు భీమనయను కుమారుఁడు కలఁడనియు, జెప్పుదురు ఈ మైలమభీమన కూడ మహాశూరుఁడై మనుమసిద్ధిరాజునొద్ద దండనాధుఁడై యుండెనని చెప్పుదురు కొందఱు మైలమభీమన శాలివాహనశకము ౯౨౫ సం॥రములోని వాఁడని చెప్పుచున్నారు. ఏది యెట్లున్నను మైలమభీమనను గుఱించి వేములవాడ భీమకవి యీక్రింది పద్యమును జెప్పెను.

చ. గరళపుముద్ద లోహమవగాఢ మహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్నికొల్మి యురగాధిపు కోఱలుపట్లుకార్లు ది
క్కరటిశిరంబుఁ దాయిలయుకాలుఁడు కమ్మరివై రివీరసం
హరణగుణాభిరాముఁడగు మైలమభీమన ఖడ్గసృష్టికిన్.

---

15. బసవపురాణము.

శ్రీకృష్ణదేవరాయల కాలముననున్న పిడుపర్తి సోమనాధుఁడు రచించిన యీక్రిందిపద్యమువలన వేములవాడభీమకవి బసవపురాణమునురచించెనని స్పష్టమగుచున్నది కాని యీబసవపురాణము తెనుగుననున్నట్లు కానరాదు. భీమకవి బసవపురాణమును కర్ణాటభాషలో వ్రాసెనని కొందఱు చరిత్రకారు లభిప్రాయపడుచున్నారు. ఆకాలమున దెనుఁగు కర్ణాటభాషలకు విశేషభేద మున్నట్లు కానరాదు. శ్రీనాధుఁడు భీమఖండములో నిట్లు వ్రాసినాఁడు—

గీ. ప్రౌఢి పరికింప సంస్కృతభాషయందు
పలుకు నుడికారమునఁ దెల్గుబాసయందు

రెవ్వరేమన్న నందుర్రినాకేల కొంఅత
నాకవిత్వము నిజము కర్ణాటభాష.

పిడుపర్తి సోమనాధుఁడు రచించినపద్యము—

సీ. విరచించె జైమిసివేదపాద స్తవం
బొక పాదముసను వేదోక్తి నిలిపి
హారభక్తవైదికం బనిశ్రుతులిడి చెప్పెఁ
బ్రతిభసోమేశుఁ డారాధ్యచరిత
సరవి శ్రీనాధుఁడా చరితపద్యప్రబం
ధముఁజేసె ద్విపదలు తఱచునిలిపి
యాతండు పద్యకావ్యముఁజేసె నైషధ
మంచిత హర్షవాక్యములు సాఁకిపి

గీ. సోమగురు వాక్యములువెట్టి భీమసుకవి
గరిమ ? సవపురాణంబు గణనఁజేసె
గానఁ బూర్వకావ్యము వేర్వేఱుగతి రచించు
వారికాది కావ్యోక్తులు వచ్చినెగడు.

భీమకవి తన కన్నడబసవపురాణమున నిట్లు వ్రాసికొనియున్నాడు.

విమల సద్గురుసేవె యలిజం
దమ భజన యలిలింగనిష్ఠా
నమతే యలితను మంధనంగళనిత్య భవభక్తి.
సమయవార్ధి వివర్ధనోళ్యజ
హిమగు శివకవిదేవనాత్మజ
సుమతి భీమను భయకవిత్వసమర్ధను సురువడా.

బసవపురాణ రచనకాలమును గుఱించి, యా పురాణమున వ్రాసిన పద్యము—

కోవిదరుకేలోళ్ళి తెనమదు
దేవనిధ్యంబరెందు సంఖేల
ళోవిశక వరుషంగళాగళుసౌమ్యవత్సరద
శ్రావణ బహుళపక్ష దశమిా
జీవవారదో ళాది వృషభేం
ద్రావతారద బసవ చరితేసమాప్తి యాయితు.

మఱియు నందు—

ఇదుసకల మహేశ్వరామళ
పదవయోజవరాగమదష
ట్పదయెనిపాల్కురికె సోమేశ్వర నకారుణ్య.
ఒదవి నఖిళాప్రపూరిత హృదయ భీమనకవి ప్రణీతా
భ్యుదయ బసవపురాణమొకధళ అష్టమాశ్వాస.

అని యున్నది.

---

16 రాఘవపాండవీయము

వేములవాడ భీమకవి "రాఘవపాండవీయ" మను ద్వ్యర్థి కావ్యము రచించి, రాజనరేంద్రున కంకితమొనరింపఁ దలంచి రాజ్మహేంద్రవరమున కేగెను. రాజనరేంద్రుని యాస్థానమున నపుడు నన్నయభట్టు కవిగానుండెను. రాజనరేంద్రుని దర్శనమొనరించుటకు భీమకవి కెట్టియవకాశమును లభింపకుండెను. నన్నయభట్టుతో మైత్రి నలిపినఁగాని, రాజ సందర్శనభాగ్యము లభించదని యెఱింగి, భీమకవి నన్నయభట్టుకడ కేగెను.

నన్నయభట్టు కాతఁడు తానురచించిన రాఘవపాండవీయముఁ జూపెను. ఆ గ్రంథమును జదివి, నన్నయభట్టు "ఈగ్రంథము

నీభీమకవి చాల రసవంతముగ రచించినాఁడు ఈ కావ్యముఁజూచి, రాజనరేంద్రుఁడు నన్నుగూడ దీనిట్లే కావ్యమురచింపుమని యాన తిచ్చు' నని యెంచి, మత్సరగ్రస్తుఁడై తెనుఁగుసాములఁ గల్పించుచు కాలయాపనముఁ జేసి, తుదకొకనాఁడు 'ఏదీ! ఆ కావ్యమును నేను ముందుగాఁ జదివి, పిదప రాజుతోఁజెప్పెద' నని పలికి, ఆ గ్రంథ మును గాల్చివైచెను.

భీమకవి యెప్పు డడిగినను 'రాజేంద్రుఁ డింకనుజూచుట కాలే' దని చెప్పుచుండెను. ఆ కాలముననే నన్నయభట్టు భారతాం ధ్రీకరణమునకుఁ గడంగియుండెను. భారతమున మొదట నాతఁడిట్లు వ్రాసికొనియున్నాఁడు—

చ. అమల సువర్ణశృంగ ఖురమై కపిలంబగు గోశతంబు ను
 త్తమ బహువేదవిప్రులకు దానము చేసిన తత్ఫలంబు త
 థ్యము సమకూరు భారతకథా శ్రవణాభిరతిన్ మదీయ చి
 త్తము ననిశంబు భారత కథాశ్రవణ ప్రవణంబ కావునన్.

క. జననుత కృష్ణద్వైపా
 యన మునివృషభాభిహిత మహాభారతబ
 ద్ధనిరూపితార్థ మేర్పడ
 దెనుఁగున రచియింపు మధికధీయుక్తిమెయిన్.

భీమకవికిఁ దుదకు నిరాశజనించి, తన్ను నన్నయభట్టు వంచించి, రాఘవపాండవీయమును నాశనము చేసెనని గ్రహించి కుపితుఁడై యాతని కడకరిగి 'నీవునన్ను మోసగించి, నాగ్రంథమును దగులఁ బెట్టినావు. ఈ పాపము నిన్నుకట్టి కుదుపకపోదు. నీవు ప్రారంభించిన భారతాంధ్రీకరణమున మూఁడవపర్వము పూర్తిగాకుండగనే కృతాంత మందిరమున కతిథివయ్యెదవు. అరణ్యపర్వము పూర్తిగాకుండగనే మృత్యువుపాలయ్యెద' వనుచు నన్నయభట్టు చేతిలోనున్న యాంధ్ర

శబ్దచింతామణి యను వ్యాకరణగ్రంథము లాగుకొని చించి, గోదావరిలోఁ గలిపెనట యందువలననే యప్పకవి—

గీ. భారతముఁ దెనిఁగించుచుఁ దా రచించి
పట్టి రాఘవపాండవీయంబు నడచె
ఛందమునడంప నీఘ్ర సంగ్రహించె
ననుచు భీమన యెంతయు నడఁచెదాని.

నన్నయభట్టు, భీమకవి మఱికొన్నిరోజులు రాజమహేంద్రవరమున నున్నచోఁ దనప్రాణములకే భంగమువాటిల్లునని యెంచి, యీపద్యము రచించి యొకనిద్వారా భీమకవి కంపెను నిందాపూర్వకమైన భావముఁ గల్గియున్న యీపద్యమును చదివికొని భీమకవి 'నేనొసఁగిన శాపము నాతఁడు తప్పక యనుభవింపవలసినదే. ఎన్ని వ్రాసికొనినను, ఎన్ని తిట్టినను నేనిఁక లెక్కసేయువాఁడ గాను' అని వెడలిపోయెను. ఆతని శాపము ననుసరించియే నన్నయభట్టు భారతమున నరణ్యపర్వమునే రచించుచు కాలధర్మము నొందెను. ఆ పద్యమిది—

చ. మతిభ్రమ నీఁగి పేర్మిసిరి మానము పెంపున భీమునిన్ బృహా
స్పతి రవిఁగర్ణు నర్జునుగ పర్ది సుయోధనుఁబోల్ప బున్యనా
మతకరిఁ దీక్ష్ణు దుష్కులునమానుషు భిక్షుఖలాత్ము నెంచ వా
కృతి పుళిన్ బలిన్ గొమరు సామిని మేరువునబ్ధిఁబోల్చెదన్.

17. పింగళి సూరన్న.

వేములవాడ భీమకవి విరచితమైన రాఘవపాండవీయ మెచ్చటను లేనందునఁ బింగళి సూరన్నఁ దానురచింపఁబూనెను. ఆతఁడు గ్రంథారంభమునఁ బీఠికయం దిట్లు వాకొని యున్నాఁడు.

శా. రెండర్థంబుల పద్యమొక్కటియు నిర్మింపంగ శక్యంబుగా
కుండుందద్గతిఁ గావ్యమెల్లనగునే నోహోయనం జేయదే

పాండిత్యంబున నందునుం దెనుగు కబ్బంబద్భుతంబందుఁ బ్రద
క్షుం డెవ్వాడిల రామభారతకథల్ జోడింప భాషాకృతిన్.

ఉ. భీమనతోడ్ల చెప్పెనను పెద్దలమాటయె కాని యెందు నొం
డేమియు నేయెడ న్నిలుచు టెవ్వరు గానరటుండనిమ్ము నా
నామహిత ప్రబంధరచనా ఘనవిశ్రుతి నీకుఁగల్గు ట
న్నామది తద్ద్వయార్థ కృతినైపుణియుం గలదంచునెంచెదన్.

పింగళి సూరన్న రాఘవపాండవీయము సుప్రసిద్ధమైనది. భీమకవి రచించెనని చెప్పుచున్న రాఘవపాండవీయ మిప్పు డెచటను కానరాదు. ఇందులకు నన్నయభట్టే కారణమని చెప్పుదురు.

---

18. కవిజనాశ్రయము.

వేములవాడ భీమకవి కవిజనాశ్రయమును రచించెనని చరిత్రకారు లభిప్రాయపడుచున్నారు. ఈ కృతినొందినది మల్లియరేచన్న యనుజైనకోమటి. ఈతఁడు భీమకవికిఁ జాలధనమొసంగి, బహూకరించెనట. కొందరు చరిత్రకారులు కవిజనాశ్రయమును గోకర్ణుఁడు వ్రాసెనందురు. ఆగ్రంథమునందు మల్లియరేచన్నయే కర్తయైనట్లు తెలియుచున్నది. ఆ గ్రంథమున—

క. అనవద్య కావ్యలక్షణ
మొనరంగాఁ గవిజనాశ్రయుండు మల్లియరే
చన సుకవి కవిజనాశ్రయ
మనుబంధము తెనుఁగు శాసనరుమగఁజెప్పెన్.

క. పరగిన విమలయశోభా
సుర నిరతుఁడు భీమనాగ్రసుతుఁ డఖిలకళా

పరిణతుఁ డయ్యెను భూసుర
వరుఁడు ప్రసాదోదిత ధృవశ్రీయుతుఁడై.

క. అనమాన దాన రవి తన
యనమానోన్నతుఁడు యాచకాచరణుడు పా
ణనమాన మిత్రు డీకృతి
కి సహాయముగా నుదాత్త కీర్తి ప్రీతిన్.

మఱియొకచో నిట్లున్నది—

క. వేములవాడను వెలసిన
భీమేశ్వరు కరుణఁగల్గు భీమసుకవినే
గోమటి రేచనమీఁదను
నీమహిఁ గవులెన్న ఛంద మెలమి రచింతున్.

ఈపద్యమువలన కవిజనాశ్రయమునకు భీమకవియే కర్తయని బోధపడుచున్నది. గోకర్ణుడు రచించెననుటకుఁ దగిన నిదర్శనము లెవ్వియు గానరావు.

'ఉ. ద్వీపులదృంచి, విశ్వజగతీపతి యుత్తమకీర్తి జాంబవం
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁజేయుటకున్ బ్రసన్నుఁడై
గోపతిధేను నవ్విభునకుం దనవైభవ మిచ్చెగాక యే
భూపతు లీవదాన్యగుణ బుద్ధులనిట్లు వహించి రుర్వరన్.'

క. నీకరవాలముపాలై
నాకంబునకరిగి రాజనారాయణయా
భూకాంతు లెంతచనునో
నాకవిటోత్తముల గర్వమడతురు కడిమన్.

19. నెల్లూరు వర్ణనము.

వేములవాడ భీమకవియు ఖడ్గతిక్కనయు బంధువులగుటచే, నాతఁడు తఱచుగా నెల్లూరున కేగుచుండెను. నెల్లూరిపై నాతఁడీక్రిందిపద్యముల నిట నుదహరించుచున్నాము. ఇవి భీమకవి విరచితములు కావని కొందఱి యభిప్రాయముగాని, అట్టియభిప్రాయమునకు హేతువేదియుఁ గానరాదు.

సీ. పాలించు నేవీట బ్రహ్మాదివంద్యుండు
లీల మూలస్థాన లింగగురుఁడు
దీపించు నేవీట దేవాలయంబులు
ధావళ్య నవసుధా ధౌతములుగఁ
బ్రవహించు నేవీట బ్రహ్మాండ కర్పరం
బొరసి మిన్నులుముట్టనున్న పెన్న
చెలువందు నేవీట జిరకాలజీవన
స్వర్ణాలచెఱువు సంపూర్ణమగుచుఁ
గీ. బ్రజలకును నున్కి సకలసంపదలకున్కి
భోగములవీఁడు సురపతిపురికి సీడు
నమ్మికలకొంకి వైరులఁ జిమ్మికొంకి
భాగ్యనికరంబు నెల్లూరు పట్టణంబు.
సీ. ధీరుఁడై యేలెఁ దిరుకాళదేవుండు
తిక్కనాయకుఁ డేలెఁ దేజమెసఁగ
మన్మసిద్ధనయేలె మహిమతో దీపించి
దాదినాగనయేలె ధర్మరీతి
మనుగొండ గోపాల మనుజాధి పతియేలె
స్వర్ణదేవుం డతి ప్రభగనేలె

గోపినాథుం డేల కుండగ్రామాశ్రిత
రమణతో శ్రీరంగరమణుఁ డేల
గీ. తిక్కనయును మఱిబుడ్డఁ గొన్నదినము లేల
నేలమీఁ దంద్రి మర్యాదలెల్లఁ గలుగ
గడకనీవేలి తండ్రిక ము మించి
శరధిగంభీర సంగమప్రఖ్యాతక్షేత్ర.

సీ. చరియించితినిగాని జగములు మూఁడుస్థాన
పరమేశ్వరునివంటి భక్తవరదు
విహరించితినిఁగాని వివిధభూములవల్లి
కొండనాథునివంటి కూర్పువేల్పు
పరికించితిని గాని బహుదేశములనంత
పద్మనాభునివంటి భవ్యమూర్తి
వీక్షించితిని గాని విశ్వమంతయుఁ బెన్న
నదివంటి దివ్యపుణ్యస్రవంతి
గీ. అరిగితినిగాని దేశదేశాంతరముల
వేదగిరివంటి పావనోర్వీధరంబు
గాన నిన్నివిశేషముల్గలిగి ధరఁ బ్రసి
ద్ధికెక్కెఁ ద్రిలింగసీమ సింహపురము.

సీ. ఆపట్టణంబున నమరంగఁ దూర్పున
మాకందచందన మహితవనము
ఆ నగరంబున కటుదక్షిణంబునఁ
జెలువారు వేయూలపట్టిబావి
ఆ యూరి పడమట నంభోజరాజివేఁ
బ్రాకటంబైన తటాకమమరు

నొప్పారు నవ్వీటి కుత్తరదిశయందు
మున్నీటికెన్నయైన పెన్నఁదనరు
గీ. కలిమి నారాజధాని మార్గంబదెన్న
బహుళగంధర్వ సింధుర బంధురంబు
రతనపుం బొమ్మలప్పురి రమణులనఁగ
వినుతికెక్కెను నెల్లూరి విధ మహిమ.
సీ. ఏపట్టణంబున నెన్నఁగ మున్నూట
యఱువది దేవాలయంబులుండు
ఏపట్టణంబున రూపింపనశ్నియు
నీరేడు బావు లింపారుచుండు
ఏపట్టణంబున నెల్లనూనవులుఁ బ్ర
శసిఁగాంచిరి నెఱజాణలనఁగ
ఏపట్టణంబున నేకాలములఁ బెన్న
కాల్వలచేత ముక్కాఱుఁబండు
గీ. శివుని కృపఁబుట్టె వేమాల శెట్టిబావి
పరగజగమెల్ల నెఱుఁగనే పట్టణమున
నట్టిపట్టణములను సౌఖ్యములకునికి
పట్టనందగు నెల్లూరు పట్టణంబు.'

20. నన్నెచోళదేవుఁడు

కావేరీనదీతీరమున నొరయ నగరమును రాజధానీనగరముగఁ జేసి కొని నన్నెచోళదేవుఁడు చిరకాలము రాజ్యపాలన మొనరించి, యశస్విలకుఁ డాయెను. ఈతఁడు క్రీ. శ. ౯౪౦ సం॥రము వాఁడని చరిత్ర కారులు వ్రాసియున్నారు. ఈతఁడు కవి; లాక్షణికుఁడు కూడనై

యుండెను. గీర్వాణమునం దసమాన పాండిత్యముగల యీ నన్నిచోళ దేవుని వేములవాడ భీమకవి సందర్శించుట కేగునప్పటికిఁ గుమారసంభ వమును విరచించియుండెను—

వేములవాడ భీమకవి కుమారసంభవమును గూర్చి యిట్లు వ్రాసినాఁడు—

" చ. రవికులశేఖరుండు, కవిరాజశిఖామణి, కావ్యకర్త, స
త్కవి, భువినన్నిచోడుఁడట ! కావ్యము దివ్యకథన్ గుమారసం
భవమట ! సత్కథాధిపతి భవ్యుఁడు జంగమమల్లికార్జునం
డవి చరితార్థయోగధరుఁడట్టె ! వినం గొనియాడజాలదే ? '

సీ. కుతలంబు నిదుకొనఁ గొలకొండకానిల్చి
 శరనిధిఁ ద్చ్చిరి సగరసుతులు
మిన్నులపైఁ బాఱుచున్న యేరిలఁ దెచ్చి
 వారాశినించె భగీరథుండు
గోత్రాచలములెత్తి కొనివచ్చి కడచన్న
 రత్నాకరముఁగట్టె రాఘవుండు
జలధి మహీంసతి మొలనూలుగాఁ జుట్టె
 పాలించె గరిగరికాలచోడు

గీ. వరుసనిట్లు సూర్యవంశాధిపతులయందు
నిధియమేరగాఁగ నిఖిలజగము
నేలి చనినవారి కెనవచ్చుసుశ్లాఘు
ధీరుఁడు నన్నిచోళజనవిభుండు.

చోళదేవుఁడు భీమకవి రచనమునకెంతయు నలరి, భీమకవిని సన్మానించెను. ఈతని తండ్రి చోడబల్లిదేవుఁ డనియుఁ, దల్లి శ్రీసతియనియు, నాతఁడు రచించిన కుమారసంభవమున నుదాహృతమైన యీపద్యము వలన స్పష్టమగుచున్నది—

చ. అరినరపాలమహాళి దళితాంఘ్రియు గుండయ పాకనాటియా
రిరువదియొక్క వేయిటికధీశుఁడు నాజను చోడబల్లికిన్
జిరతరకీర్తి కగ్రమహిషీతిలకంబన హైహయాన్వయాం
బురశశిరేఖయైన గుణభాషిణి శ్రీపతికిన్ దనూజుఁడన్.

---

21 చోడగంగు

నన్నిచోళదేవునకు చోడగంగు పినతండ్రికుమారుఁడు. ఈచోడగంగు నన్నిచోళునకు దండనాథుఁడై జగదేకప్రఖ్యాతిఁ గాంచెను. ఈతని ప్రభుభక్తి పరాయణతకు సంతసించి నన్నిచోళుఁడు తిరుచనాపల్లిలోఁ గట్టినదుర్గమునకు అధిపతిఁజేసెను. చోడగంగుకూడ నన్నిచోళదేవుని వలెనే కవితచెప్పుచుండువాఁడు. భీమకవి తిరుచనాపల్లికిఁ బోయి, చోడగంగు దర్శనమొనరించి యీక్రింది పద్యములఁ జదివెను.

చ. అనిమొన జోడగంగడు మురారి బకారి నరుండుమాదిరిజం
డనఘన చక్రతోమల శరాసనకుంతము లల్కఁబూని వ్రే
యను వడిడాయనేయఁ బొడువన్ గళమస్త్రవత్సమర్మముల్
తునియలె? నుగ్గుగావె? యెతదూరవె? నాటవె? వైరివీరులన్.

ఉ. భోజుఁడుమంకు, ధర్మజుఁడు బొంకు, శశిపతి రంకుకల్వపూ
రాజుకళంకు, దైవతధరాజముడొంకు పయోధియింకు, నర
భోజభవుండు వంకు, ఫణిభూషణదేవుఁడు సంకు, పద్మినీ
రాజ హితుండుక్రుంకు సరిరారుగుణంబుల నీకుధారుణిన్.

తా. మంకుతనము గలిగియున్నందున భోజరాజు నీకెనకాఁడు. కురుక్షేత్ర సంగ్రామసందర్భమున నసత్యముఁ బలికినందున ధర్మరాజనృతవాదియయ్యెను. జారుఁడగుట దేవేంద్రుఁడు నీకు సరికాఁడు. కళంకముఁ గలియుంటచేఁ జంద్రుఁడును నీకు సరికాఁడు. క్రుంగియుండుటచే

మేరుపర్వతముకూడ నీకు సరికాదు. ఇంకునట్టి గుణముండుటచే సాగరముకూడ నీతోఁ బోల్పదగినదికాదు.

చోడగంగు భీమకవి పద్యముల నాకర్ణించి, సంతుష్టాంతరంగుఁడై యాతని నుచితరీతిని సత్కరించెను.

22· భూతవైద్యుఁడు

భీమకవి వాసస్థానమైన ద్రాక్షారామములో నాతని పినతండ్రి కుమారుఁ డుండెను. ఆతనిపేరు విఠలదేవుఁడు. ఆ విఠలదేవుఁడు పట్టి పిఱికిపంద. ఆతని భయమునకుఁ బిఱికి తనమునకుఁ దగినట్లు తఱచుగా భూతములు, పిశాచములు నాతనిని సోకుటయు, నతఁడు తఱచుగా మంచముపట్టుటయు జరుగుచుండెను. తలిదండ్రులుకూడ నిందులకు తోడగున ట్లాబాలునికి విద్యాబుద్ధులు గఱపింపక, లోకజ్ఞానశూన్యుఁడగు మూర్ఖునిగాపెంచిరి. విఠలదేవుఁ డొకప్పుడు జ్వరపీడితుఁడై యుండఁగా నొకభూతవైద్యు డాగ్రామమునకేగి, యాపూట తిండికిఁగూడ చాలినంత ధనములేనివాఁడై యేమిచేయుటకును దోఁపక వీధులవెంబడి తిరుగుచుండగా విఠలదేవుని యార్తనాదము విననయ్యెను.

భూతవైద్యుఁడు లోనికేగి, ఆబాలుని మంచముకడ నిలువఁబడి 'ఓంహ్రీం క్లీం హ్రూంఫట్ స్వాహా, హరాత్ హరాత్ ! శాకినీ ఢాకినీ మోహినీ ఓం ' అని బిగ్గఱగా నందఱును హడలిపోవున ట్లరచెను. ఇరుగుపొరుగు అమ్మలక్కలందఱును జేరి ' అవునమ్మా ! ఆ కుర్రవా డెప్పుడూ ఇంతే. భూతముసోకినది. నిక్కువము. భూతవైద్యము చేయించు ' డని సలహానిచ్చిరి.

ఆ వైద్యుఁడు ' మీకు వలయునో పద్మమువేసి చూపింతును. మూడు నిమిషములతో భూతమును బోఁగొట్టుదును. ' అని వారికి

నచ్చుచెప్పి, పద్మమువేసి "ఆఁ! ఆగు! ఎవరునీవు, చెప్పు, కాశపో యిన చింతబరికెతో వీపుఁ బగులగొట్టెదను. ఆ! ఎవరునీవు? వేముల వాడ భీమకవివా?" అనెను "అదేమి చిత్రమమ్మ! భీమకవి పిన తండ్రి కొడుకుపైఁ బ్రయోగముచేయు టెందైన వినినామా? కని నామా? ఎంత చిత్రమమ్మా! ఏమి విడ్డూరమమ్మా!" అని చెప్పు కొనసాగిరి. దేశాటన మొనరించి నాఁడేతిరిగివచ్చిన భీమకవి కీవార్త తెలిసెను.

ఆతఁడు తిన్నగా భూతవైద్యునికడ కరిగి, "ఏమయ్యా! వైద్యుఁడా! నేను ప్రయోగముచేసినానని యందఱితోను జెప్పుచు న్నావట, ఏదీ పద్మమువేసి చూపు" మని యడిగెను. ఆభూత వైద్యుఁడు భీమకవి తన్నేమని శపించునోయని భయపడి, యేదో యొక మిష పెట్టి, యిప్పుడే తిరిగివత్తునని చెప్పి వెడలిపోయెను. భీమకవి యంతట నాబాలుని పరీక్షించి "జ్వరముతక్క మఱేమియులేదు. ఈవైద్యుని హడావిడివలన నదిమఱింత తీవ్రస్వరూపము, దాల్చినది." అని ఔషధమిప్పింపగా, నది మటుమాయ మయ్యెను. "అయ్యో! నిజముగా నేను సమయమున కదృష్టవశమున వచ్చితినిగాని లేకున్నచో నేను బ్రయోగము చేసితినను నిందనాతలపైఁ బడునుగదా!" యని యీక్రింది పద్యముల రచించెను—

ఉ. పోఁడిమి మంత్రముల్చదివి భూతములన్ వదలింతుమంచు నా
డాడను మోసగాండ్రు మృషలాడిధనంబుగడింప జూతురీ
పాడుగుణంపు మానిసులఁ బాపుల చెంతకుఁజేరనీక పం
ద్లూడఁగ దాడ్రవేసినను నొందరు పాపమొకింత యేనియున్.

ఉ. వచ్చినవాఁడు భూతమయి శాతకఠోరకుఠార వేలనో
పచ్చలితప్రతీవ్రగతి బాధలుపెట్టునటంచు పామరుల్
పిచ్చితలంపులన్ దవిలి భీతిలుచుండెదరీ ధరాస్థలిఁ
జచ్చినవాని కెక్కడిదిశక్తి? వివేకము నందరేజనుల్.

శా. కవిమాన్యుండు శపించెనేని యదియే గాఢప్రయోగంబుగా
భువినెవ్వారిని నాశనంబునలుపుం బుణ్యాత్ములే సజ్జనుల్
కవిసత్కారమొనర్చి సంపదలు భోగంబుల్ సౌఖ్యసంతానముల్
దవులన్ బొందుట దక్షవాటికవిరాట్పత్వంబె చాటించెడున్.

చ. అనిమొనఁ గూలిపోయె నల నాయువొసంగితిఁ దిక్కమంత్రికిన్
గనికరమొప్పసంపదల గంగునకిచ్చితిఁ దొల్లికోపమున్
బెనఁగొని పోతరక్కసునిఁ బెట్టితిశాపముఁ జచ్చునట్లుగా
ఘనుఁడను వేములాడ కవికాంతుఁడ భీమవరప్రసాదుఁడన్.

ఉ. మానుగబంధుకోటి నభిమానమునన్ దిలకింతుఁగాని లో
నూనిన కోపవేశమున నొప్పిశపింపగ విశ్వలయ్యెడన్
బూని ప్రయోగమున్ సలుపఁబూనితినం చనిందఁజెందఁగా
లేనని సప్రమాణముగ లేఖినిముట్టి వచింతు మాటికిన్.

---

23. నల్లసిద్ధిమహీపాలుడు.

నల్లసిద్ధి మహీపాలుని కోరికచే భీమకవి శతకంధర రామాయణము రచించెనని వాడుక. కాని ఆ గ్రంథ మిప్పుడెచ్చటను కానరాదు. ఒకటిరెండు సంవత్సరములు భీమకవి నల్లసిద్ధి నృపాలునికడ నుండెను. ప్రథమమున నాతని కీరాజు దర్శనము సులభముగాఁ గాలేదు. ఆస్థాన కవియైయున్న యాతఁడు చాలదినములు త్రిప్పుచున్నందున విసుగుఁజెంది, భీమకవి యాతనికడకేగి "ఓయీ! రాజ దర్శనముఁ జేయింతువా? లేక శపింపుమందువా?" అని కఠినముగా నడిగెను.

ఆతఁడంత భయకంపితుఁడై "అయ్యా! భీమకవీ! నిగ్రహానుగ్రహసమర్థుఁడవగు నీకెందైన నాటంకముగలదా? నేను రావల

యునా ? నాసాయము కావలయునా ? ' అనెను. ' ఓను. అక్కఱ లేదు గానినన్నుతెలియనివారు నిరోధించిరేని యుగ్రుండనై శపింపవలసి వచ్చును. అనవసరముగానితరులంగష్టపెట్టుట నాయభిమతముకాదు. ' అని పలుకగా, నాకవి విస్మితుండై మాఱుమాటాడక రాజదర్శనముం జేయించెను. నల్లసిద్ధిరాజు అంతకుమున్నే భీమకవి యశస్సునాకర్ణించి యుంటచే గౌరవించి ఆదరించెను.

నల్లసిద్ధికిని రాజరాజునకును నొకప్పుడు మహాసంగ్రామము వాటిల్లెను. ఆ రణమున నల్లసిద్ధమహీపతియే విజయమునొందెను. భీమకవి యాసంగరమునిట్లు వర్ణించెను.

ఉ. వాండిమినల్లసిద్ధి జనవల్లభుం డోర్చినరాజుభీతుండై
యాంధ్రనుగానకుండ వృషభాంకముం బెట్టుకొనంగం జూచితో
నేండిదియేమి నీవనుచు నెచ్చెలులెల్ల హసింపనంతలో
మూండవకంటితోడి దొరమూర్తి వహించిన బ్రమెక్కురంగనల్.

భీమకవి విరచితమైనదని చెప్పంబడు శతకంధర రామాయణ మెచ్చటను లభింపకున్నను నందులోనిదని యొకపూర్వకవి ఉదహరించిన పద్యమిది—

ఉ. వారక వారకామినుల వర్తులచారుకుచోపగూహముల్
కోరక కోరకోల్లసితకుంజములన్ జిగురాకుపానుపుల్
చేరక బారుకేరళ కళింగకులింద నరేంద్రమందిర
ద్వారవిహారులై సిరులనందక నందకపాణికొల్వరే ?

---

24. నారాయణభట్టు.

మహాభారత రచనమున నన్నయభట్టారకునకు విశేషముగం దోడ్పడిన నారాయణభట్టు భీమకవి దగ్గఱ ఆంధ్రమున కవిత్వము

చెప్పుట నభ్యసించెను. నారాయణభట్టు సంస్కృతాంధ్ర కర్ణాటభాషలం దసమానపాండిత్యము గలిగియుండెను. భీమకవియెడ నాతఁడు గురుభక్తియుక్తుఁడై విధేయుఁడై మెలంగుచుండెను. నారాయణభట్టును, నన్నయభట్టును సహాధ్యాయులైనట్లు యీక్రింది పద్యమువలన గ్రహింపనగును—

ఉ. పాయక పాకశాసనుని భారతఘోరరణంబునందు నా
రాయణభట్టు తానును ధరామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁడుం దనకిష్టుఁడున్ సహా
ధ్యాయుఁడునైనవాఁ డభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్.

ఇట్టికవిత్వము పేరుచెప్పినయెడల నందులకుం దగినవారిలో నగ్రగణ్యుఁడని భీమకవినే పేర్కొనవలయును. చంద్రరేఖావిలాప రచయితయై, యఖండయశస్సుముపార్జన మొనరించిన కూచిమంచి జగ్గకవి తన గ్రంథమున నిట్లుల్లేఖించి యున్నాఁడు

'క. భీమకవి రామలింగని
శ్రీమన్మథుఁడై చెలఁగు శ్రీనాథకవిన్
రామకవి ముఖులను బ్రో
ద్దామగతిఁ జిత్తవీథిఁ దలచి కడంకన్.'

25. పావులూరి మల్లన.

భీమకవికి పావులూరి మల్లన సమకాలికుఁడు. ఈతఁడు తెనుగున గణితశాస్త్రము రచించిన కవిశిఖామణి. నియోగిబ్రాహ్మణుఁ డాపస్తంబసూత్రుఁడు తన గ్రంథారంభమున నిట్లు వ్రాసికొనియున్నాఁడు.

'క. ఇలఁ గమ్మనాఁటిలోపల
విలసిల్లిన పావులూరి విభుఁడను సూత్రా

కలితాపస్తంబ ద్విజ
కులతిలకుఁడ వినుతగార్గ్యగోత్రోద్భవుడన్.

రాజనరేంద్రుఁడీ కవివతంసునకు పీఠికాపుర సమీపముననున్న నవఖండవాడ నిచ్చి బహూకరించినట్లీ క్రింది పద్యములు దెలుపు చున్నవి.

ఉ. శ్రీనిలయుండు శివ్వనను జిమ్మనమన్మతి సూర్యదేవునిన్
ధీనిధిఁ బోలమార్యునిని దేజమునన్ రవితుల్యులైన యా
సూనుల నల్వురం బడసె భూరిజనస్తుత సత్యభారతీ
స్థానులఁ బద్మగర్భువదనంబులు నాలుగుఁ బోలువారిలోన్.

ఉ. శ్రీలలనేశుఁ డాంధ్రనృపశేఖరుఁడై చనురాజరాజభూ
పాలకుచేతఁ బీఠపురిపార్శ్వమునన్ నవఖండవాడయుఁ
బ్రోలు విభూతితోఁ బడసి భూరిజనస్తుతుఁడైన సత్కళా
శీలుఁడు రాజపూజితుఁడు శివ్వనపుత్రుఁడ మల్లనాఖ్యుఁడన్.

ఈతఁడు రచించిన గణితము పావులూరి గణితమని ప్రసిద్ధి చెందియున్నది. ఆ గణితమున మొదట నీపద్యములు కాననగును.

శ్లో. శ్రీకంఠం సగుణం సమస్తజగతాంకర్తార మీశం గురుమ్
భూతోయానల చంద్రసూర్య పవనవ్యోమాత్మమూర్తిం విభుమ్
నిత్యానంద మయోపయోగిరిజ యాసార్థం ప్రజావర్ధయే
మాయా యోగమపైతితం శివకరం వందేశివం శ్రేయసే.

శా. అర్కాది గ్రహపంచక గ్రహణకాలాన్వేషణోపాయమున్
దర్క వ్యాకరణాగమాది బహుశాస్త్రప్రోక్త నానార్థనం
పర్కాదివ్యవహారమున్ భువనరూపద్వీప విస్తారముం
దర్కింపన్ గణితప్రవృత్తి వెలిగాఁ దార్కొండెటింగించునే?

శైలిని చూడుఁడు!—

చ॥ చెలికిపడంశముగా బ్రియకు శేషములోపలఁ బంచమాంసమున్
బొలుపుగ దాని శేషమున బోదకు నాలవపాలునిచ్చి యం
దులఁ దనపాలుఁదాగొనియెఁ దొమ్మిదిజేనలు రాజహంసమీ
నలినమృణాళ మెంతసుజనస్తుత మాకెఱుఁగంగఁ జెప్పుమా.

పావులూరి మల్లనపై భీమకవి యీపద్యము వ్రాసెనని యొక గ్రంథమున నుదాహరింపఁ బడినది

" సీ. ఆందోళికమునం దతిరహస్యంబుగాఁ
జాపరాయినిఁబెట్టి జాటినావు
జలనిధిలోతు లెక్కలచేతఁ గన్గొని
యద్దరిద్దఱియొద్ద కరగినావు
మూసినబండిలో మునిగియుండెనని తెల్పి
తేనికిఁ గోపంబుఁజేచినావు
గాలిచే నల్లాడు కాగఁడాచుట్టలో
గద్యాణముల మూటఁ గాంచినావు
గీ. గణితశాస్త్రంబు రచియింపగల్గినావు
బతిసి మెప్పించి గ్రామముల్వడసినావు
తలఁప నీసాటి మంత్రులిద్ధరను గలరె?
మహితగుణవార శివ్వనమల్లధీర ! "

---

26. రాయనభాస్కరమంత్రి.

రాయనభాస్కరమంత్రి నామాంకితులైనవారు పెక్కురున్నట్లు చరిత్రలు తెలుపుచున్నవి. రాయనమంత్రి పుత్రుఁడగు భాస్కరుఁడు సాహిణిమారునకు భాస్కరరామాయణము రచించి కృతినొసంగెను.

మన వేములవాడ భీమకవి కాలమునాఁటి రాయనమంత్రి భాస్కరుఁడు తిక్కనసోమయాజికిఁ బితామహుఁడు. తిక్కనసోమయాజి తండ్రి కొమ్మనామాత్యుఁడు. ఈరాయనభాస్కరుఁడు రాజేంద్రచోళునకు దండనాథుఁడై శాశ్వతకీర్తి నంపాదించెను. భీమకవి యొక నాఁడు యీ రాయనమంత్రి భాస్కరునికడ కరిగి, తనకొక యశ్వము నిమ్మని యడిగెను. మంత్రి ఆలోచనాధీనుఁడై ప్రత్యుత్తర మిచ్చుట కాలసించుటచే నది యనంగీకారముగా భావించి యీ పద్యముఁ జెప్పినాఁడు—

క. వగమాన్పి యర్థికియ్యని
మగముండకు మీసమేల మ్రాకుమూతిపయిన్
దెగఁగొఱుగఁ డాయె మంగలి
రగడంమనఁ గీర్తిఁదోచ రాయనిబాచా!'

భాస్కరమంత్రి యాపద్యమునాలకించి నవ్వి, భీమకవినిఁ దనయశ్వశాల కడకుఁ గొంపోయి యుత్తమాశ్వమునిచ్చి, 'భీమకవీంద్రా! నీకెన్ని గోవులు కావలయునో కోరుకొను' మనఁగా, నాతఁడు 'భాస్కరామాత్యా! ఒకటిరెం డావులు నాకుఁజాలు' నని పలికి యీపద్యముల వ్రాసెను—

'క. చేకొని రాయనిబాచఁడు
కాకాలు గుణించు పిన్నకాలమునాఁడే
లాకేత్వ మియ్యఁజాలఁడు
దాకను గొమ్మియ్యడిట్టి ధన్యులుగలరే? '

'ఉ. ఒకఁడు మాంసమిచ్చె మఱియొకఁడు చర్మముఁగోసియిచ్చెవే
ఱొక్కఁడు నస్థినిచ్చె నిఁకనొకఁడు ప్రాణములిచ్చె వీరిలో
నొక్కక పట్టునర్థ బ్రమకనోపకయిచ్చిరొ కీర్తికివచ్చిరో
చక్కఁగజూడు మంత్రికులసంభవ ! రాయనమంత్రిభాస్కరా ! '

ఈ భాస్కరమంత్రి తనూభవుఁడు కొండనామాత్యుఁడు. కొండనామాత్యుఁడు కూడ భీమకవి నాదరించి, గౌరవించెను. భీమకవి కొండనమంత్రిపై నీపద్యములఁ జెప్పెనని చాలమంది కవులు చరిత్రకారులు వ్రాయుటచే వాని నిటనుదహరించు చున్నారము—

శా. కాండాగ్ర్యస్థిత భాండభూపతివృథక్రైలేయ శ్రైనేయసూ
కాండాటాధిపకేతు హాహాలీలాకాశస్రవంతీ మగు
త్కాండ ఖండలతుండ పాండురయశః కర్పూరపటభవ
త్కాండా, రాయన మంత్రిభాస్కరుని కొండా, దండనాథాగ్రణీ!

శా. రెండానాల్కలు సాంపుదాఁచు కినిన్ లెక్కింపగా నొక్కటౌ
గండా గొండిశిఖండి బంధకికి లెక్కన్నాల్గు నాల్కల్ కదా
చండారాతి కిలాటకిన్ మహాందేజస్సార ధాత్రీలస
త్కాండా, రాయనిమంత్రి భాస్కరుని కొండా, దండనాథాగ్రణీ!

ఆ. వె. పడుచు నిడినవాఁడు బద్యమిచ్చినవాఁడు
కడుపు కిడినవాని నడుపవలయు
నడువలేనివాని నయవిదు లెంతురా
భువిని భాస్కరేంద్రపుత్త్ర! కొండ!'

27. బీదమార్యుఁడు.

రాజమహేంద్రవరమును రాజరాజనరేంద్రుఁడు పరిపాలించుచుండగాఁ బీదమార్యులకు ద్రాక్షారామ సమీపముననున్న కోరుమిల్లి యను గ్రామమును శాసనపూర్వకముగా నొసంగెను. వేములవాడ భీమకవి దాక్షారామమున నుండునప్పుడు తఱచుగా బీదమార్యునికడ

కేగుచుండెను. భీమకవియుఁ బీదమార్యుఁడును గలిసి యొకనాఁటి యుదయమున స్నానార్థమై గోదావరి కరిగిరి. అది వేసవికాలము సముద్రపుఁ బోటుతగిలి గోదావరి నీ రుప్పగానుండెను. భీమకవి యది తెలియనివాఁడై, యాచమనముఁ జేసెను. నీరుప్పగానున్నందున వెగటు తోఁచెను. బీదమార్య డదికాంచి 'కవీంద్రా! ఏమట్లు వెగటొందినట్లు కాన్పించుచున్నా' వని ప్రశ్నింపఁగా నాతఁడు జరిగినది చెప్పెను. అంత నాతఁడు 'కవిచంద్రమా! సముద్రపుఁబోటు తగిలి నీరుప్పనైనది. అంతమాత్రమున సందియమొందనేల? నీవేమన్నది జరుగదు?' అనియెను. భీమకవి యాతఁ నీపద్యముఁ జదివెను—

'చ. సుమహితవార్ధి కౌఁగిటను జుట్టినియుక్ రహింపనాతనిన్
గమనధృతిక్ బెనంగిమెయి గ్రుక్కవచ్చితివీవు గౌతమీ
రమణిరో! నీకు సాగరుని రవ్వుతరంబుగ బీదమార్యుఁడా
చమనముఁ జేయఁబోవునిఁక సాగవుమూయెమటన్ వినోదముల్.'

ఇట్లనినంతనే నాజలముయొక్క యుప్పఁదఁముబోయి మంచి రుచిగలదయ్యెను. స్నానానంతరము బీదమార్యుఁడు భీమకవినిఁజూచి 'కవీంద్రా! వేసవికాలమునందైన యీసా రుప్పఁదనము చెందకుండునట్లు చేయు' మనియెను. భీమకవి యగ్రయుని యీ క్రిందిపద్యముం జెప్పెను—

'ఉ. ఎప్పుడునిన్ను భీమకవి యిట్టులొనర్చెనో? నాఁటనుండి నీ
యుప్పఁదనంబు మాని యిటనొప్పుగఁ దియ్యఁదనంబునొందుమా
యొప్పులకుప్ప గౌతమి! మహోజ్జ్వలభక్తుఁడు బీదమార్యుఁడున్
దప్పకనిన్ను నెల్లపుడు దద్దయుభక్తినిఁ బూజజేసెడున్.'

నేఁటికిని కోరుమిల్లిదగ్గర నీరు ఏకాలమునందును నుప్పగా నుండదు.

28. నృసింహపురాణము.

భీమకవి వత్సవాయ తెలుంగురాయలకు నృసింహపురాణమును రచించి, కృతి యిచ్చెనని చెప్పుదురు. నృసింహపురాణమును భీమకవి రచించు సందర్భమును మాత్రము పెద్దకథగాఁ జెప్పుదురు.

వత్సవాయ తెలుంగురాయలకు వేఁటయం దధికమగు ప్రీతి. ఆతఁ డొకనాఁడు సాయుధులగు నాశ్వికులను బదాతులను గొందఱిని వెంటనిడుకొని మృగయావినోదార్థమై యరణ్యమునకుఁ బోవుచు, భీమకవిని వెంటనిడుకొని వెళ్లెను. వారు వనముచేరుసరికి భానుఁ డస్తాద్రికేగెను. 'కలవరముఁ జేయక వనములో నాలుగు వంకలకుఁ బోయి కలఁతనొందించి మృగములఁ జంపుఁ' డని తెలుంగురాయలు తన పరివారమున కానతిచ్చి, తానును భీమకవియు నొకదిక్కుగా నా వనాభ్యంతరమునకుఁ బోయిరి.

భీమకవి 'రాజేంద్రా! ఘోరకసూకరహర్యక్ష కరాళవ్యాళాది భయంకరమృగ సంకీర్ణమైన యీవనమునఁ బ్రవేశించితిమి. ఏ క్రూర మృగము మనలనెదుర్కొనునో' యనెను. అంతలో నొకవరాహము వారి కెదురుగా వచ్చెను. తెలుంగురాయ లేమిచేయుదునా యని యోచింపుచుండెను. 'ఏమిరాజా! ఆలోచింతువు? శరపరంపరచే నాసూకరమును వధింపుము. త్వరపడుము. లేకున్న ఆజ్ఞయిమ్ము. నేనే యావని చేయుదును' అనియెను.

'ఏమి బ్రాహ్మణుఁడా! నీవు రణతిక్కనవలె శౌర్యప్రతాప సమన్వితుఁడవైనట్లు తోచుచున్నది. వేఁటలోఁగూడ నీ కభిరుచి యున్నదా!' యని తెలుంగురాయఁడు ఆశ్చర్యముగాఁ బలుక, భీమకవి 'రాజవంశసమా! నాకిఖడ్గ మనవసరము. ఒక పద్యము చాలు నా వరాహ మొక్కయడుగైన కదలకుండ జేయుటకు, నేనట్లు

చేసిన వరవ నీవు శరజాలముచే దానిం బంధింపవలయును ' అని వచించి, యీ పద్యముఁ జెప్పెనట—

' చ. కడకు ధనంజయుండు మును ఖాండవమున్ దహియించువేళనే
ర్పడ శరజాలబద్ధమయి వర్షములన్ జలజాలనడ్డిలి
యుడివిని నందుగానకట నాగువరాహము ! నాదువాక్యనన్
బాదువదు బ్రోద్దుకూడ నినుభూపతి కర్ణనేతు నిమ్మెడన్. '

ఆ వరాహ మొక్కయడుగైన ముందునకువేయక ఆగిపోయెను. తెలుంగురాయలు నిశ్చేష్టుండయెను. ' రాజా ! ఇఁక నీ ప్రతాపముఁ జూపు ' మని భీమకవి వచించి, తనవాక్బంధము నడలించునరి కా వరాహము మూర్తీభవించిన రౌద్రిమోయని రాయలపైఁ బడఁబోయెను. నేర్పున దాని విసరును తప్పించుకొని తెలుంగురాయలు నిశితశరజాలముచే నా పందిని బంధించి, తన చాకచక్యముఁ బ్రదర్శించునరికి భీమకవియు నాశ్చర్యమగ్నుఁ డాయెను. భీమకవి ' రాజేంద్రా ! మన కిరువురకును గూడ సమానమగు శక్తిబలము లున్నవి. మృగయావినోదముకూడ పాతక హేతువే యగును. కావున నాసూకరమును జంపక విడచిపుచ్చుము. ఇఁక నింటికి మరలుదము. ' అని పలికి, పరివార సమేతముగ నింటికిఁబోయెను.

పిమ్మట నా నేటకేగి వరాహమును జంపఁబోయిన పాపము పరిహార మగుటకై భీమకవి వరాహపురాణము లేక నృసింహపురాణములో నొకచోట—

' చ. సురుచిర పానపాత్రమును సుందరియొక్కతె కేలనిండుచం
దురుఁడు ప్రకంపితాంగములతోఁ దిలకించెఁ దదాననాంబుజ

స్ఫురిత విలాసవైభవము సొంపలరం గువ్రముచ్చిలింపఁ జె
చ్చెరఁ జనుదెంచి పట్టువడి చేడ్పడి భీతివడంకఁ జూడ్పునన్.'

అని చదువఁగా తెలుంగురాయలు నిర్భరానందవివశుఁడై బహుళసత్కార మొనరించెనట!

నృసింహపురాణములోని కొన్నిపద్యములు:—

'చ. కలనకుఁ జే నభశ్చరులు కంపయుఁ జెందరు దేవ్య కిన్నరుల్
తలఁగిరిఁ బచ్చరల్ మునులుఁ దత్తరమందిరిఁ జేనువచ్చి మీ
యుటజములెల్లఁ బాసి మిమునందఱఁ గాచెదనంతవట్టు మీ
గలిగిన వానియుందుఁ బసికెట్టభయమ్మును డెల్లభంగులన్.

చ. శ్రుతిమతధర్మమార్గములు సోద్యపుమూల్యము లప్పురంబునన్
జతురతఁ బుణ్యవస్తువులు సారవిముక్త పదంబులమ్ము వా
రతులిత విఘ్నశాసన సమాహితులైన మహాత్ములంచితో
ద్ధతిఁ గొనువారు మానువిహిత వ్రత పారగులైన బోధనుల్.

గీ. పాదవి యొకపెత దీపియును భువియుఁ జెసలు
బాదివిక్రోసి యుండు చీఁకటి ప్రోవువలన
మిక్కుటంబుగఁ గాలుక గ్రుక్కినట్లు
కరవటంబున జగిదండ ఖపి మము.

క. అదియట్ల కాను చెప్పినఁ
జెదలంగునె దేవదేవు శ్రీరమణేశున్
మదినుంచుకొన్నవానిని
బాదవునె యాపదలు? దవిలిఁబొందునె తమముల్.

ఉ. శ్రీస్తనకుంకుమద్రవ నిషిక్త భుజాంతర భాగ విస్ఫుర
త్కౌస్తుభ నూతనార్క రుచి గర్వితనాభిసరోజసారథ

ప్రసుత మత్తభృంగవర రాగరసోల్బణభోగిభోగ త
ల్పాస్తరణుం దలంచుసుకృతాత్ముల పాపసమస్తకల్మషుల్.

చ. కడిదివరంబు వారిరుహగర్భునిచేఁ గొనినాఁడు వాఁడుమీ
యెడననిశంబుఁ బెన్పుగయు నీనునుదిశేషము నెమ్మనంబులోఁ
జడిగొని యుండుగావున నసాధ్యుఁడవధ్యుఁడు దైత్యనాథుఁడే
వడుపునఁ బౌరుషంబుగొని వానిజయించుట ప్రేరుఁజూడగన్.

గీ. పొగడ మ్రాకులమొదలను బుష్పరసము
తెరగి నెత్తావియాదున నెరయనొప్పెఁ
జూచుకొలఁకును పున్న నిఁకపులుదలిర్పఁ
గడఁగి వనలక్ష్మి యుమిసినకళ్ళియనఁగ.

మ. ధరణీమండలి దిగ్గిరందిరిగఁ బాలాళంబు [illegible] సి
[illegible]వనాథ ప్రముఖాఖిలామర [illegible] వోలి[illegible]
నెరయాన [illegible] సంధవాలయము[illegible] ని [illegible] నెన్వేళ శ్రీ
కర[illegible] తేయు[illegible] ధవో[illegible] భవ [illegible] ము[illegible].

క. మీఱిన మానుల కిచుకను
మాటలుగికయున్న మీసమ్ముగిమేము వే
మాఱుఁ గొనియాడఁగాఁ దగు
గీఱును స్వప్నమునఁ లబుధిఁ గల్పితకధయముల్.'

---

29. కులోత్తుంగ చోడదేవుడు

రాజరాజ చోడుని కుమార్తెను పరిణయమైన విమలాదిత్యుని కుద్భవించిన కుమారుని పేరు రాజరాజనరేంద్రుఁడు. ఈతఁడు తన మేనమామయగు రాజేంద్రచోడుని కుమార్తె అమ్మంగదేవునిఁ బెండ్లి

చేసికొనెను. ఈదంపతులకు జన్మించిన మగశిశువునకునకు రాజేంద్రచోడు డనియే నామకరణము చేయబడెను. ఈ రాజేంద్ర చోడుఁడే చోళరాజ్యాధిపతియైనపిమ్మట కులోత్తుంగ చోడదేవుడని పిలువఁ బడసాగెను.

భీమకవి ప్రశస్తి నాకర్ణించి యున్నవాఁ డగుటచేఁ గులోత్తుంగ చోడదేవుఁడు పిలిపించి, సత్కరించెను. ఆతఁ డేయుద్ధమునకేగినను భీమకవినిఁ దనతో దీసికొనిపోవుచుండెను. అందుల కనుగుణ్యముగా కులోత్తుంగ చోడదేవున కెన్నఁడును బరాజయ మనునదియే కలుగకుండెను. ఈతని శత్రువులెల్లయును భీమకవినిఁ దమవంకకు ద్రిప్పుకొని, విజయమునంద నభిలషించుచుండిరి. ఒకప్పుఁ డొకశత్రురాజు వచ్చి, భీమకవి యెక్కడికో పోవుచుండఁగాఁ బిలిచి 'ఆర్యా, మారాజ్యమున కొకసారి దయచేసి, మాసత్కారములంది పోరాదా' యనఁగా, నాకవి యందుల కంగీకరించి యారాజేంద్రునితోఁగూడ నరిగెనట. కులోత్తుంగ చోడదేవుఁ డీయుదంతమంతయు నెఱిగి, ప్రచండ సైన్య సమేతుఁడై యారసపాలునితో సంగర మొనర్పబోయెనట. కొన్ని దినములు గడచినపిదప వేములవాడ భీమకవి తనకొఱకే యామహా సంగ్రామము జరుగుచుండెనని యెఱింగి, యారాజునకు కులోత్తుంగ చోడదేవునకును రాజీచేసి, తాను కులోత్తుంగ చోడుని రాజధానికిఁ బోయెనట.

---

30 గొల్లభామ.

వత్సవాయ తెలుంగురాయఁడు పెద్దాపురాధీశుఁడై యున్నపుడు భీమకవి తఱచుగా నతనిదర్శనార్థ మరుగుచుండెడి వాడని చెప్పియుంటిమి. ఆ యూర నొకసుందరాంగి 'మజ్జిగోయమ్మ మజ్జిగ' అనుచు, శిరస్సుపై నుండు ఘటములోని చల్లయంతయుఁ గ్రింద చిందు

నట్లతియొయ్యారముగ నడచుచు విక్రయించుచుండెనట. యౌవనోద్భాసితులగు యువకులు చల్ల యవసరములేకున్నను ఆకాంతతో సరస సల్లాపములాడు నెపంబునఁ జల్లఁ గొనుచుండిరట. ఒకనాఁడు తెలుంగు రాయలును భీమకవియు సౌధము పైయంతస్తున నిలువఁబడి వీధివైపు చూచుచుండఁగా నావిలాసిని యటునిటు త్రిప్పుకొనుచుఁ బోవుచుండెను. తెలుంగురాయ లామెను భీమకవికిఁజూపి, "కవివరేణ్యా! ఆమెకంత నిర్లక్ష్యభావమేమి? ఆమె యెవ్వరు?" అని యడుగ భీమకవి "రాజచంద్రమా! ఆమె విలాసిని అని ఆమె వేషమే చెప్పుచున్నది. ఆమె దుశ్చరిత" అనెను. "నీకెట్లు తెలియు?" నని రాయలు ప్రశ్నింప నాతఁడు "రవిగాననిచో కవిగాంచునేకదా! ఆమె యుదంతముఁ జెప్పెద నాలకింపు" మని యీక్రింది పద్యమును జెప్పెనట.

"ఉ. భూపతిఁజంపితిన్ మగఁడు భూమిభుజంగముచేతఁ జావఁగా
నాపద నొందినొంది యుదయార్కుని పట్నముఁజేరి వేశ్యనై
పాపముఁ గట్టుకొంటి సుతుఁబట్టిభుజంగని జెట్టవట్టిసం
తాపముఁజెంది యగ్నిఁబడ దగ్ధముగాకిటు గొల్లభామనై
యీపని కోర్చుకొంటి నృపతీ! వగ పేటికిఁ జల్లచిందినన్."

తెలుంగురాయఁ డాశ్చర్యపరవశుఁడై యానారీమణిని బిలిపించి "నీచరిత్ర దెలుపు" మన నామె యిట్లు చెప్పదొడఁగెనట.

"ఆర్యా! నేనొక విప్రునిభార్యను. నేను వానముచేయు పురాధిపతి నన్నుఁజూచి విమోహితుఁడై నాతోఁ జెలిమిచేసెను. నాపతికి నాదుష్ప్రవర్తనముఁ దెలిసి, నన్ను మిక్కిలిగా నిందించుచుండెను. నాపతి కెట్లయిన విషమిడి చంపినచో రాజుతో నిర్విచారముగా, నిరభ్యంతరముగాఁ గాలము గడపవచ్చునని యూహించి ఫలహారమున విషముకలిపి యొకపళ్లరమున నుంచితిని. ఆరాజకుమారుఁడు వచ్చి,

నేను చూడకుండ నాఫలాహారములఁ దానుభుజించి, విగతజీవుఁ డయ్యెను. నాపతియొక గ్రామాంతరమునుండి వచ్చుచు సర్పదష్టుఁడై ప్రాణములఁ బాసెను. కుమారుఁ డింటినుండి వెడలనడిచెను. తిండికిలేక, వేశ్యావృత్తి నవలంబించి, అనలమున నుఱికియు, నగ్నిహోత్రుఁడు కూడ నన్ను తాకవెఱచుటచే బ్రతికి యిచ్చట నీరీతిగా చల్ల నమ్ముకొనుచు "వనము జేయుచున్నా" నని చెప్పి, తెలుఁగురాయల వలనఁ గొంతధనము తీసికొని వెడలిపోయెను.

---

31 భీమకవి చాటుపద్యములు

ఉ. నవ్యవిలాసరమ్య నలినంబసి బాలను ఖడ్గసార భా
భివ్యసనంబునం బరగుభృంగకులోత్తమ తద్వియోగతా
పవ్యథ బ్రాణవిల్వను కృపాగుణమేర్పడ బ్రాహ్మణోనహం
తవ్యయనంగ నొప్పువచనస్థితి నిందకెఱుంగఁ జేయుమా.

చ. బిసరుహగర్భువ్రాతయును విష్ణుని చక్రము వజ్రివజ్రముఁ
బెసలను రామబాణము యుధిష్ఠిరు కోపము మౌనిశాపమున్
మసకవుఁ బాముకాటును గుమారునిశక్తియుఁ గాలుదండమున్
బశుపతి కంటిమంటలును బండితవాక్యము రిత్తవోవునే?

ఉ. మానుగ విశ్రమాక్షర సమంచితమై స్వరమూఁదిసం దదీ
యానుగుణాక్షరంబు గొసిద్ధైనను జెప్పఁగనొప్పు నీక్రియన్
భానుసహస్రభాసి వృషభాధిపుడిట్టులనర్థయుక్తమై
పూనిన పో నఖండవళిపొల్పగు నాదికవి ప్రణీతమై.

ఉ. వారక వారకామినులకర్థుల చారు కచోపగూహముల్
కోరక కోరకోల్లసిత కుంజములం జిగురాకు పానువుల్

చేరక చారు కేరళ కళింగ కుళింగ నరేంద్ర మందిర
ద్వార విహారులై సిరులనందక నాదకసాంశిఁ గొల్వరో.

గీ. అగరుపాఁగన వెసనిచ్చి పాదవికొనిన
వొలఁగి పోవఁగూడని యుండి పులుతుపవను
డిందుఁ దలదూర్చుకొనియెనో యిప్పుడనగ
నమరుఁ దాళవృంతముల మాఁగాలిలోను.

క. నెఱయుఁగా నీ ఛందము
తెలుఁగెలుఁగక కవిత సెప్ప దివురునతఁడు ద
ద్వర చీఁకా చీఁకు గుఱ్ఱుఁ
బరపినగతి నిఖిలహాస్య పదసిరతుఁడగున్.

క. అప్పురివు నతఁడు ఘనుఁడా
అప్పు నొసఁగి [illegible]
చెప్పగవలె సాహిణిమా
ర్పన దానమును ఘనుఁడు దా[illegible]మున్.

క. మాటాడరాదు సభలఁ
మాటాడినఁ దప్పరాదు మగసింగములకున్
మాటయె మానము కాదా
సాటువు గలవారికెల్ల సాహిణిమారా?

క. ఇంతుల మనముల సరిసా
మంతుల మనములను బుద్ధిమంతుల మదిలోఁ
జింతింపని బ్రతుకేటికి
సంతత సత్కీర్తిహార సాహిణిమారా!

32. మహిమ.

వేములవాడ భీమకవి యొకనాఁడు కొందఱు బ్రాహ్మణులతో దేవాలయమంటపమున గూర్చుండియుండఁగా నొకఁడీవేళ తిథియేమని యడిగెను భీమకవి 'అమావాస్య' యనెను. బ్రాహ్మణు లందఱును నవ్వి 'చాలగొప్పవాఁడవే ? నేఁ డమావాస్యయా? ' అనెను. ఆనాఁడు పౌర్ణమయై యుండెను. కాని తనపంత మోడిపోవుట కంగీకరింపనివాఁ డగుటచే 'మీరానేనా తెలివితక్కువవాఁడను ? చూడుఁడు మీరనినట్లు నేఁడు పౌర్ణమకాదు. అమావాస్యయే ' అని చెప్పెను. 'అట్లయిన సాయంకాలమువఱకు నిచ్చటనే యుందము. చంద్రుఁ డుదయింపఁడు. చీఁకటియె జగత్తు నలముకొను ' నని వచించి, ద్రాక్షారామ భీమేశ్వరుని ప్రార్థించెను. ప్రొద్దుగుంకెను. ప్రపంచమంతయు భీమకవి చెప్పిన ట్లొప్పున గాఢతిమిరావృతమయ్యెను. ఎల్లరు నాశ్చర్యవివశులై, భీమకవినెంతయుఁ గొనియాడి 'కవివరేణ్యా ! నీమహిమ యసాధారణమైనది. ఇఁక యథాప్రకారముగా వెన్నెలఁ దెప్పించు ' మనిరి. భీమకవి మఱల భీమేశ్వరునిఁ దలఁచికొనెను. ప్రపంచమంతయు పిండి యారఁబోసినట్లు వెన్నెలచేనిండి, హృదయాహ్లాదకరముగ నుండెను. భీమకవి అన్నదివ్యమైనను తూచాతప్పకుండ జరుగుచుండెను. ఎల్లరు నాతని మహిమనుగాంచి, యద్భుతానంద సంభ్రమాశ్చర్యనిమగ్నమానసు లగుచుండిరి.

---

33. కళింగాధిపతి.

వేములవాడ భీమకవి యొకానొకప్పుడు కళింగాధిపతి యగు రాజేంద్రచోడుని కడకు దర్శనార్థము యరిగెను. ద్వారపాలకుఁడు భీమకవి యెంతచెప్పినను లోనికిఁ బోనీయకుండెను. భీమకవి కోపో

ద్రిక్తుండై 'నన్ను లోనికి వెళ్ళనిచ్చెదవా లేదా' యనెను. 'స్వామీ! ఆగ్రహింపకుండుము. మహారాజుగారు అవసర రాజకార్య నిమగ్నులై యుండుటవలనను శత్రురాజులపై దండెత్తదలంచి యుండుటవలనను నిప్పు డెవరితోడను సంభాషించుట కంగీకరింపరు. దయయుంచి, నన్నిబ్బంది పెట్టకుండు' అనెను.

'ఓరీ వెఱ్ఱివాడా! మీరాజు రాజకార్యాలోచనా పరతంత్రుండై యున్నను నన్ను నిరోధింపంజాలడు. వెళ్ళనిమ్ము' అని చెప్పినను, ఆ పరిచారకుండు వినకుండుట భీమకవి కుపితుండై 'కుచ్చితుండా! నామహిమ యెఱుంగక నిరోధించితివి. నీశరీర మాపాదమస్తకము మంటలు బయలుదేరుగాక' యని శపించుసరికి, ఆ పరిచారకుని యొడలంతయుం గాల్చినట్లు మంట లారంభమయ్యెను. భీమకవి వెడలి పోయెను. ఆ పరిచారకుండు అయ్యో మొయ్యోయని భూమ్యాకాశములు ప్రతిధ్వనించునట్లు విలపించుచు, భీమకవి పోయినదిక్కుగా బయలుదేరి, వెదకి వెదకి వేసారినవాడై తిరిగి యంతఃపురము కడకు వచ్చి రాజుతో జెప్పెను. 'అయ్యో! ఎంతపని జరిగినది? ఆ మహానుభావునియెడ నేల యపచార మొనరించితివి?' అని మందలించి, చారులను నలుదిక్కులకంపెను. భీమకవి ఆయూరనే యొక బ్రాహ్మణునియింట బసచేసియున్నాడని తెలిసికొని రాజేంద్రుండు కబురంపి, రావించి, 'హే మహాత్మా! పరిచారకుని యపరాధము క్షమించి, యతిదీనముగ విలపించుచుం బ్రాణమాత్రావశిష్టుండై పడియున్న వానిని రక్షింపవే' యని వేడుకొనంగా, భీమకవి దయార్ద్రహృదయుండై శాపము నుపసంహరించెను. పరిచారకుండు బాధానివృత్తి నొంది, భీమకవి పాదములపైఁబడి క్షమార్పణగోరెను.

రాజేంద్రుండు భీమకవి నుచితరీతిని సత్కరించి, 'మహాత్మా! ఈ సౌధమునకెదుట నీకొబ్బరిచెట్టు అడ్డముగనున్నది. తావకమహాత్మ్య

ముచే నిది దారినుండి తొలఁగునట్లు చేయవే' యని యడుగ నాతఁడు 'సరే.' యని యొకపద్యముఁ జదువునరికా కొబ్బరిచెట్టు దూరముగా నుండెను. ఎల్లరు నిమహిమ నాలోకించి, విస్మయపరీతచేతస్కులైరి.

---

34 ఇతర పద్యములు

' ఉ. అంతదిగంత దంతురిలతాంత నిశాంత సితాంతకాంతవ
స్త్యంతిక తాంతసాంధజనతా తరసంతతకృంతనప్రథా
త్యంత సుమంతవిస్ఫుర దుదంతపకాంతి సంతతి
క్రాంత దురంతశాంతరతి కాంతిము ప్రొల్చె వసంతమెంతయున్.

చ. ధరణితలేంద్రనందన విధంబుగనుండఁగనగోరి మున్ను కి
న్నరవరుఁ డిచ్చినట్టి ఘనవస్తుతమైన యదృశ్యవిద్య న
య్యిరువురు గుప్తమూర్తులయి యింద్ర సహోదరిమందిరంబునన్
దరలకయుండి రట్టియెడఁ దప్పియుఁ జేరఁగవచ్చి యచ్చటన్.

అప్రసిద్ధములు

' సీ. ఆరయఁ బరదేశయాత్ర సేయుటయుండు
తనకుఁదానే వండుకొనుట రెండు
పిలవని పేరఁబోసి, తొలఁగిపోవుట మూఁడు
నలయఁగ యాచకవృత్తి నాల్గు
తన పరిపాలించను జేరుకొన్నయైదు
గురువెరుంగని రాజుఁ గొల్చుటారు
చదువు నెరక యుండి సభకుఁబోవుట యేడు
నెన్న దారిద్ర్యంబు నెనిమిదవది

గీ. అష్టకష్టము లనియెడు నవ్వియిప్పి
గాన యిటువంటి వెవ్వరికైన వలదు
చారుతరమూర్తి; దేవతాచక్రవర్తి
రమ్యగుణధామ, కావేటిరంగధామ.

క. ఆడినమాటలు దప్పిన
గాడిద కొడుకండ్రుగా వినియయ్యో,
వీడా నాకొక కొడుకని
గాడిద యేడ్చెంగదన్న ఘనసంపన్నా!

క. అసమాన దానవిద్యా
రసికత లేనట్టి నరుని బ్రదుకేటికి నీ
రసవేలుక తిని బ్రదుకదె
పసరము తనకడుపునిండ పసరముకొండా!

క. సమశీల శ్రుతియుతులకు
సమధనవంతులకు సమసుచారిత్రులకున్
దమలోన సఖ్యమువివా
దము దగుఁగాని మనములకును దగునే యోమున్.

క. కోటాన కోటులిచ్చినఁ
గూటికి సరిరాదు దేవ కోటులరారా
పాటించి యుక్త వాక్కెఁ
గూటికి మాటల్లకోటె! గుణరత్ననిధీ.

క. అనిబాటున నిధనవ్వను
ధనసంపద నవ్వు నుచితదానవిహీనున్
దనయుని ముద్దాడంగా
బెనిమిటిఁగని జారనవ్వు బిచ్చయరేచా.

క. పదివేలమంది కిచ్చియుఁ
దుదకొక్కని కీయకున్న దొరకవు కీర్తుల్
పదివేలు నోమునోచిన
వదలదె యొకఱంకువంక నన్నియునుంగా.

క, ఇప్పటి యన్నముకొఱకై
త్రిప్పలబడి కందనేల? దేవుఁడు శిలలోఁ
గప్పనొసంగెడు హారము
తప్పులుగ మహేంద్రవాస, గోకర్ణేశా.

క. చెప్పినపని యొనరించిన
యప్పనితోఁ గల్గుగహాన మదిసదనమగున్
జెప్పినపని యొనరింపని
యప్పనితోఁ గల్గు సదనమదిగహనమగున్.'

— భాస్కరుఁడు —

"సీ. ఏమంత్రి సత్కీర్తి హిమసేతుపర్యంత
మవనిమండలము ముత్యాలశాల
ఏ మంత్రి మొగసాల యేప్రొద్దుచూచిన
సంగీతసాహిత్య సరసగోష్ఠి
ఏ మంత్రియిలవేలు పేదరేఖామాళి
చండేశ్వరీ మహాశంభుశక్తి
ఏ మంత్రి సౌందర్య మిందివరాక్షుల
వాలారుఁజూపుల వలపుముద్దు
గీ. అతఁడు హరిదాసవంశాబ్ధి కబ్ధిభవుఁడు
అర్థిదారిద్ర్యగాఢ తమోర్కుఁ డతఁడు

దానధర్మ పరోపకారానుకూలి
భాస్కరుని రామలింగన్న భాస్కరుండు.'

'సీ. కడఁగిమేఘుం డేకకాలంబునను కాని
కోమరొప్ప నేవేళఁ గురియఁగలఁడె
కలభూరుహ మొక్క కాలంబునను గాని
గరిమనేవేళలఁ గాయఁగలదె?
కమలారి తానొక్క కాలంబునను కాని
యేవేళ నమృతంబు నీయగలఁడె
కామధేనువు నేకకాలంబునను గాని
పెంపొందనేవేళ బిదుకఁబడును?
గీ. వలుచనై పోక యాకల పాలులేక
వట్టిపోవక చిల్లరవంత లేక
యనుదినం బర్థులకొసంగెదౌర! భువిని
ఘనసుగుధసాంద్ర! రామలింగయ్య చంద్ర."

"మ. అయలక్ష్మీనిధి రాయన ప్రభుని బాచామాత్యుఁ డశ్రాంతమున్
నియతిన్ బ్రాహ్మణపూజసేయు టభివర్ణింపంగ శక్యంబెత
త్ప్రియ యగేహంబున హేమపంజరంబునన్ బెలర్చుత ప్రార్చుత
పిప్రియమేధాయనుచుం బఠించు శుకశారీ కిన్నరద్వంద్వముల్.

ఉ. ఏమిని లింపశాఖ? పనియేమిను రేశ్వర యీవినిన్నుఁ జిం
తామణి మీఁటినాఁడటకదా మనరాయన బాచకోవిద
గ్రామణి, యానయింతటను కాచుచు మీవిభవంబునందుని
న్నోమతియందునీగురువునోనిగురువునోసుకుమారత నీకుమారునో.

ఉ. రాజితకీర్తిశాలియగు రాయనిబాచ! భవద్గృహంబు ది
క్పూజిత మౌచుమించె సురభూధర భూధర భూధరేంద్ర కాం

తాజనుగోత్ర రుగ్వ్యధుర ధాంగ రధాంగ రధాంగ శేష భూ
షాచల జాహ్నదాహిత తుషారతుషారి తుషారధామములన్.

సీ. ఫణిరాజు తనశిరోమణు లడిగిచ్చునో
యనుచు విష్ణువు క్రిందఁ గనఁగియుండె
కైలాసపతి ధర మెక్కడనిచ్చునో యని
యుగ్రుఁడక్కడ కావలుండెఁబ్రాణ
ఘనయాదు మణులనే తప్పినిచ్చునో యని
వనధిన తలదాచి వరుణుఁడుండె
సురధరాధరము నెవ్వరికిచ్చునో యని
తరణి యక్కరుచుఁ దిరుగుచుండె
గీ. ఔర! నీదానవిఖ్యాతి యాఖండలాదిశుల
మించినవిధంబె నీకీర్తి నొచంద్రముమె
గాఢదారిద్ర్య యామినీచంద్ర
భాగ్యదేవేంద్ర! రాయన భాస్కరేంద్ర.

“సీ. నీపంక్తి నొకనాఁడు నెఱిభుజించిన విప్రుఁ
డమృతాన్నమునను నరుచిసేయు
నీసభాస్థలి నొక్కనిముసమున్న జనుండు
తల్పశేషునినైనఁ దప్పువట్టు
నీరూప మొకనాఁడు తేఱిచూచిన భామ
కందర్పునైన దాఁ గాలఁదన్ను
నీచేతిదానమ్ము నెమ్మినమ్మిన యర్థి
యెమ్మెధనాధిపుఁ బొమ్మవెట్టు
గీ. నీవె నినుఁబోలుదువుగాక నిన్ను నెన్ని
యున్న మంత్రులనెన్నుట పిన్నతనమె

బాలికాపాత్రిణ నూతనపంచబాణ
భాస్కరేంద్రుని రాయని భాస్కరేంద్ర!

సీ. అతిథికోట్లకు నిలనమృతాన్న సత్రంబు
నంబలిసత్రంబు నాతురులకు
ఆచార్యులింద్ల రామానుజసత్రంబు
నూనెసత్రము శిరసాస్నానములకు
బాలకులకును నేర్పడఁ బాలసత్రము
కామసత్రము విటగ్రామణులకు
జలకమాడుట కింటజలసృష్టి సత్రంబు
తాంబూలసత్రంబు ధన్యులకును
గీ. కట్టడలుచేసి వినుకొండ పట్టణమున
సర్వకాలము సత్కారపూర్వకముగ
మంత్రిరాయన భాస్కరామాత్యుఁ బోల
గలరె? దాతలు మూఁడులోకములయందు.

సీ. నిత్య సత్యత్యాగనీతిలో శిబిఁజెప్ప
నినుఁజెప్పి మఱియును నిన్నుఁజెప్ప
బహుపరాక్రమునఁ బరశురామునిజెప్పి
నినుఁజెప్పి మఱియును నిన్నుఁజెప్పి
రఘుకులోత్తముఁడైన రామచంద్రునిఁజెప్పి
నినుఁజెప్పి మఱియును నిన్నుఁజెప్పి
సుకుమారతను నరి సురరాజసుతుఁజెప్పి
నినుఁజెప్పి మఱియును నిన్నుఁజెప్పి
గీ. చెప్పఁదగుఁగాక యితరులఁ జెప్పఁదగునె
కలియుగంబున నీవంటి ఘనుఁడుకలఁడె

అమితగుణసాంద్ర ! మానినీ కుముదచంద్ర
భాగ్యదేవేంద్ర! రాయని భాస్కరేంద్ర.

ఉ. రాజిత కీర్తిశాలియగు రాయని భాస్కరు వేఁడఁబోవఁగా
నాఁజికిసిల్లనున్ బరువియాలికిసిల్లను నర్థికిల్లనున్
దేజము పిన్నులేని యాతిదీనుని హింసనివేఁడఁబోవఁగా
నాఁజికిసిల్లనున్ బరువియాలికిసిల్లను నర్థికిల్లనున్——"

వేములవాడ భీమకవి యిల్లు దిగంతవిశ్రాంత యశోవిరాజితుండై పరమపదించెను అతని పాంచభౌతికకాయము ప్రపంచము వీడినను, కీర్తి ఆచంద్రతారార్కమై విలసిల్లుచున్నది.

——

కొన్ని చాటువులు

—పెమ్మయ సింగభూపతి—

ఉ. మచ్చికలేనిచోట నవమానము వచ్చినచోట ముందుగాఁ
గుచ్చితులున్నచోట గుణకోవిదు లుండనిచోట విద్యకున్
మెచ్చనిచోట రాజు కరుణించనిచోట వివేకులుండిరే
నచ్చట మౌనమాత్రము సుగుణాకర! పెమ్మయసింగధీమణీ.

ఉ. వాననలేని పువ్వు బుధవర్గము లేనిపురంబు నిత్యవి
శ్వాసము లేనిభార్య గుణవంతుఁడు గాని కుమారుఁడున్ సద
భ్యాసములేనివిద్య పరిహాసప్రసంగములేని వాక్యమున్
గ్రాసములేనికొల్వు కొఱగానివి పెమ్మయసింగధీమణీ!

ఉ. ఆడికకోడఁ జేసి యుపకారము చిన్నబు తెరుఁగఁ జేసి ము
న్నాడినమాట తాఁ దిరుగనాడక యుండఁ డయే ప్రల్లదం

బాపనయో సిగ్గుమానియాచకు లయ్యంబు నుపీడఁజేసి వాఁ
డేడని మోగిచుయ్యెడు మహీస్థలిఁ బెమ్మయ సింగధీమణీ!

ఉ. మూడలమీఁద నాసగొనమానిసి కెక్కడికీర్తి కీర్తిపై
వేడుకగల్గు నాతఁకి విత్తముమీఁద మమత్కడాన యీ
నేమ జగంబునందు వెలపోస్సిన కీర్తిధనంబు గాంచి న
త్రైష్ఠ మాశంబుఁజేసికొనియె బమ్మయసింగఁడు దానకర్ణుఁడై.

ఉ. పెట్టకకీర్తిరాదు వలపింపక యింతికి నీ పుత్రేరు తాఁ
దిట్టక వాదులేదు కమనీయత వైరుల సంగరంబులోఁ
గొట్టకవాడ లేదు కొడుకొక్కఁడు పుట్టకముక్తి రాదయా
పట్టపురాజువైన సదిపద్ధతి పెమ్మయ సింగధీమణీ.

— చెఱువు —

వేములవాడ భీమకవి యొకప్పుడు ద్రాక్షారామమునుండి పదిమైళ్ళ దూరముననున్న యొక యూరునకుఁ బోవుచుండగా మధ్యనొక చెఱువు వడ్డమయ్యెను. ప్రక్కనుండి పోవుదమన మార్గమంతయు కంటకమయమ్మై, బురదతో నిండియుండెను. చేయునదిలేక యాతఁ డట్లు కొంతసేపు వేచియుండెను. ప్రొద్దెక్కుచుండెను. భీమకవి క్షుత్పీడితుఁడాయెను. ఆతఁడొకసారి దేవినిఁ దలఁచుకొని "నాకు మార్గ మేర్పడుఁగాక" యనునరికి చెఱువు పాయలై మార్గమిచ్చెను. గట్టుననున్నవారందఱును భీమకవి మహిమను గాంచి, యబ్బురమందిరి.

— గువ్వల చెన్నని పద్యములు —

నీత్యుద్బోధకము లగుట నీపద్యముల నిట నుదాహరించుచున్నారము—

క. అదుగఁదగువారి నదుగక
బదుగుల నదుగంగలేమిఁ బాపంగలరా

వడగళ్ళఁ గట్టువడునా
గుడిరాళ్ళను గట్టుకన్న కువ్వలచెన్నా.

క. సారాసారము లెఱుఁగని
బేరజమునకు బుద్ధిచెప్పఁ బెద్దలవశమా
నీరెత్తి పోసిపెంచిన
కూరేనా నేలవేము కువ్వలచెన్నా.

క. కలిమిగలవాఁడె మనుజుఁడు
విలసిత సత్కీర్తిచేత వెలయఁగవలదా
కలిమేమి యెల్లకాలము
కులగిరులా కదలకుండ కువ్వలచెన్నా !

క. కలిమిగల లోభికన్నను
విలసితముగఁ బేదమేలు వితరణియైనన్
జలిచెలమమేలు గాదా
కులనిధి యంభోధికన్న కువ్వలచెన్నా.

క. విలువరిస దానగుణములు
కలవారికిఁగాక లోభిగాడ్దెలకేలా
తలుపేల చాపగుడిసెకుఁ?
కులపావన కీర్తివన్న కువ్వలచెన్నా?

క. వెలివిద్య లెన్నియైనను
కులవిద్యకు సాటిరావు కుంభినిలోనన్
వెలకాంత లెందఱున్నను
కులకాంతకు సాటికారు కువ్వలచెన్నా.

క. తలలెంత పెంచుకున్నన్
కులధర్మము విడిచి కన్నకూళ్ళుం దిన్నన్

గలుగదు మోక్షము చిత్తము
విలయము గాకన్నబిజల వేముఁలచెన్నా

క. ఎన్నగల జీవరాసుల
నన్నిఁటిగర్భమునఁబుట్టి యాటనునుజుంపై
తన్నటిగి బ్రదుకవలెనా
కొన్నాళ్ళిక నెచటనున్న గువ్వలచెన్నా.

ఉ వారక యీశ్వరుండు తలపై ధరియించిన యంతమాత్రన
వ్వారిజవైరితోఁడ సరివత్తువె యుమ్మెతపూవ! నీపసం
వారిధులుబ్బునో దెసలు వన్నెలఁదేరునొ చంద్రికాంతముల్
నీరవునో చకోరముల నెవ్వగదీఱునొ తాపమూఱునో.

ఉ. పీనసరోగి నిన్నుఁదలపిష్టి సమానముచేసినంతనే
వాసి వివేకహీనతకువందుఁనేల కురంగనాథమా
మానవతీకపోల కుచమండలమండిత చిత్రపత్రికా
నూనవితాన వాసనల నొందుటలోకము నిన్నెఱుంగవే.

ఉ. ఎవ్వఁడవీవు? కాళ్ళుమొగమ్మున హంసమ! నెందునుండువో
దవ్వుల మానసంబునను; దానివిశేషము లేమి తెల్పుమా
మవ్వపుఁగాంచ నాళ్ళములు మౌక్తికముల్ గలవందు; నత్తలో
యప్వియెఱుంగ; మన్ననహాహా! యనినవ్వెబకంబులన్నియున్.

మ. ధర నత్యుత్తమమైననీరువి మనస్తాపంబువిర్వంగ స
త్పురుషానీకము మోపుఁగాని యొకయుల్పుండో పనేత్రిదు
స్తరనై దాఘ విదాహతాపమడపన్ ధారాధరాచంద్రసా
త్కారధారావళిగాక యర్హమగునె గండూషతోయంబులున్.

ఉ. చేతికివచ్చుకార్య మెడసేసితివద్దులు శత్రులైరి యిం
కేతరినైన కార్యముఘటించెదనన్న ఘటింపనీవు నీ
చేఁతగునట్టి చెద్దమును జేసితివింతియుకాక యింకనా
వ్రాఁతలోఁక యింతమార్పఁగలవా! గ్రహచారము! దుర్విచారమా.

ఉ. కాదనిపించుకోఁ దగదుకాని గుణంబునహించి లోభిచే
లేదనిపించుకోఁదగదు లేనిదు రాశకుఁబోయి యిందురా
గాదనిపించుకోఁదగదు రట్టడియై కరినెక్కి దిక్కిదూ
పేదదియెంత? తుంపెరవునీహానమత ? నితాంతనై భవా.

చ. ఎనయు,గహీనుదంట జలమింతయు సిల్వసపాదుగుంట నీ
చునకుఁ బదార్థమంట తనుఁజూచి సహింపని యూరనుంట లే
దనియెడు చేనిపంట వెసనాఁకటికందని వంటమంటకా
జనకసుతాభిరామ బుధసన్నుత! శ్రీపెనుమల్ల రాఘవా.

చ. కరిగమనల్ గుణాత్ములనెకాని గమింపరు హీనజాతిగా
పురుషులఁగాని భూభుజులుప్రోవరు కానలఁగాని మేఘముల్
కురియవు సత్యశౌచములకుం బెడఁబాసినవానిఁ గానియిం
దిరవరియింప దుర్వ్యయవినీతులఁగాని ధరి పదెంతయున్.

చ. పిలువపకూటికిన్ వెతలఁబెట్టు ధరావరుఁజేలు పీటికిన్
జలములు లేనియేటికిని సారెకుఁబందువులున్న నోటికిన్
బలవురతోటి పాటికిన్నృపాలురనాటికిఁ బోవరాదయా
బలువదరీ దరీకుహరభాస్వదరీ యదరీదరీహరీ.

ఉ. తంత్రులులేని వీణయును దానమురాగము లేనిగీతముల్
మంత్రములేని సంధ్యయును మానములేనితపంబు వేదవి

తంత్రములేని యాగముఁ బదజ్ఞతలేని కవిత్వతత్త్వముఁ
మంత్రులులేని రాజ్యము సమానములియ్యవి మున్ప్రయుక్తముల్.

ఉ. గంధవుఁజెట్లకేంగ నరకంబుపయోనిధి బాడబాగ్నినా
కందఫలంబు క్రిందనొక కందురుదుంప జగద్విలోకనా
నందము మేఘమండముఁ బయినాఁచిన మూఢిక నకారణంబుగా
నుంచరువారిసన్నిధి నయోగ్యులుకొందఱు మల్లికార్జునా!

ఉ. చూతపలావతంస! నినుఁజూచితిఁ గన్నులపండువయ్యె! లో
పాతిశయంబునన్ బరిమళాస్వతమయ్యె దిశాంతమెల్ల వి
ఖ్యాతియొసంగె నీకుఁ జముత్రైనము గల్గునా కనెమ్మదిన్
గౌతుకమొప్ప నీహృదయకర్కశభావముఁ జూపఁబోవఁ గన్.

— శృంగారము —

'శా. పూర్ణల్కాసి సరోజబాణముల నంభోజాక్షి నువ్వాయలన్
భావంబెంతయు నిస్సే మేను పడలెన్ దాపంబు రెట్టించె నే
నీవాఁడన్ మధురాధరంబొసంగవే సిక్కంబునన్నేలవే
రావే మానిని! కావవే తరుణి సంరక్షించు చంద్రాననా!'

°. మృదుతల్పంబు విశారలీలఁ బిగి ధమ్మిల్లంబు చేఁబూని రా
గదదృగ్జలములతోడఁ గానుపలియంగా మోముమార్చ్వుచున్
వదలం బాఱిన వీవిఁబట్టుకొని కన్యారత్నమప్పగె. ద
త్సదనభ్రాజితరత్న దీపకళికాస్తంభంబు క్రీసిడకున్.

శా. లోకాలోకపరీతభూభువన మాలోకించువుణ్యుండవో
రాకాచంద్ర! భవత్సమానముఖ మత్ప్రాణేశ్వరిం బాసి నే
నాకందర్ప శరాగ్నికీలంకునైయున్న చందంబు నీ
వేకాంతంబునఁ దెల్పవయ్య! దయతో నేలాలతా తన్వికిన్.

సీ. పరిణామమేమయ్య! ప్రాణనాథునివార్త
విం మనోయనియుందుఁ జాదమామ!

విరహాగ్ని చల్లగా విభునియాకారంబు
కందునోయనియుందుఁ జందమామ!
పతికాకుఁజుట్టిచ్చి మతికాంక్షదీరంగ
నుందునోయనియుందుఁ జందమామ

గీ. చక్కదనమున నీసరిచందమామ
యాత దున్నట్టియూరెప్పె నయ్య! మీరు
పోతిరా! నాదువివరంబు పొసఁగఁజెప్పి
సాహసాంకుని రమ్మను చందమామ.'

'ఉ. నారలుకట్టి కూరలనెనంబుగ నుగ్రవనంబులో విప
ద్భారమునొంది వందురినఘ్నుని నుజ్జ్వలరాజ్యనైభవో
దారులమై కనుంగొనిముదంబును బొందఁగఁగాంచుకంటి నిం
పారఁగ నొందుగల్గునె కృతార్థతయొందును గౌరవేశ్వరా!'

సమాప్తము.

శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.